నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 26 | ఆగస్టు | 2025 | పేజీలు : 22




# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

- మతం పేరుతో బిజెపి రాజకీయాలు చేస్తుంది
- దేవుడి పేరుతో ఓట్లు అడిగే బిచ్చగాళ్లు బిజెపి వాళ్లు
- కెసిఆర్ ఆయన కుటుంబం చేసిన అవినీతి అక్రమాలకు కచ్చితంగా శిక్ష అనుభవించక తప్పదు
- కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ జైలుకు వెళ్లక తప్పదు
- టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం
- కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్


వర్ధన్నపేట ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య...

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో నిర్వహించిన జనహిత పాదయాత్ర వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం లో జన నీరాజనం పలికింది. జనసంద్రం మధ్య సాగిన ఈ యాత్ర పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపింది. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం నుండి ప్రారంభమైన పాదయాత్ర వర్ధన్నపేట కొత్త బస్టాండ్ మీదుగా అంబేద్కర్ సెంటర్ కు చేరుకుంది. దారి పొడవునా ప్రజలు ముఖ్యంగా మహిళలు మిగతా 2లో..



## యూరియా కోసం చెప్పులతో క్యూలైన్ కట్టిన రైతన్నలు

పిఏసిఎస్ గోదాం ఎదుట యూరియా కోసం పడిగాపులు



2 లో



## శ్వేతార్క గణనాథునికి గజారోహణం

కాజీపేట పురవీధుల్లో గజవాహన సేవలో గణనాథుడు

3 లో

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

తండ్రి అంతిమయాత్రలో ముగ్గురు కుమార్తెలు



2 లో

## బెయిల్ కండిషన్లు ఉల్లంఘించిన సైబర్ నేరస్తుడు అరెస్ట్



2 లో

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాయిని, మేయర్



హనుమకొండ, ఆగస్టు 25, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జనహిత పాదయాత్ర నిమిత్తం హనుమకొండ జిల్లా కి విచ్చేసిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి స్వాగతం తెలియజేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గుండు సుధారాణి , ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బెయిల్ కండిషన్లు ఉల్లంఘించిన సైబర్ నేరస్తుడు అరెస్ట్

హనుమకొండ, ఆగస్టు 25, మేజర్ న్యూస్ సూర్య: మార్చి–2025లో తిరుమల హ్యాచరీస్లో పనిచేసే మేకల శ్రీనివాస్కు ఒక నకిలీ నెంబర్ నుండి మెసేజ్ వచ్చి, తన స్నేహితుడు కొత్త నెంబర్ నుండి పంపాడని నమ్మించి ఓం సాయి ట్రేడర్స్ అకౌంట్కు ఒక కోటి అరవై ఎనిమిది లక్షల రూపాయలు పంపించేశారు. తర్వాత అది సైబర్ మోసం అని గుర్తించి, శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఇట్రూా.21/2025 కేసు నమోదు చేశారు. విచారణలో సంజీత్ కుమార్ సింగ్ పింటూ సింగ్ (ఉ.ప్ర.) నేరానికి సంబంధించి అరెస్ట్ చేయబడి, జైలు కు తరలించారు. అనంతరం కోర్టు షరతులతో బెయిల్ ఇచ్చి ప్రతి ఆదివారం వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో సంతకం చేయాలని ఆదేశించింది. అయితే, నిందితుడు ఆగస్టు 3న హాజరు కాలేదు. దాంతో ఏసిపి సైబర్ క్రైమ్ గిరికుమార్ కల్కోట కోర్టులో మెమో వేశారు. కోర్టు ఆగస్టు 19 న నిందితుడిని మళ్లీ అరెస్ట్ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఆదివారం పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి పరకాల సబ్ జైలుకు తరలించారు. బెయిల్ షరతులు ఉల్లంఘిస్తే కోర్టు ద్వారా బెయిల్ రద్దు చేసి తిరిగి జైలుకు పంపిస్తామని అధికారులు హెచ్చరించారు. ఈ సందర్భంలో టీజీ సిఎస్బి డైరెక్టర్ శిఖా గోయల్ ఏసీపీ గిరికుమార్ కల్కోటని అభినందించారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

### తండ్రి అంతిమయాత్రలో ముగ్గురు కుమార్తెలు



కేసముద్రం,ఆగస్టు 25: కేసముద్రం మండలం, తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన తూళ్ళ ఐలయ్య (60) అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా కూతురు తలకొరివి పెట్టిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. మృతుడు ఐలయ్యకు భార్య పూలమ్మ, ముగ్గురు కుమార్తెలు మహేశ్వరి, స్రవంతి, ప్రియాంక లు ఉన్నారు. ఆ ముగ్గురు కుమార్తెలకు వివాహాలు సైతం జరిగాయి. మృతునికి కుమారుడు లేకపోవడంతో పెద్ద కుమార్తె మహేశ్వరి తండ్రికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించగా బంధువులు,చూపరులు కన్నీటి పర్యంతమయ్యారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

మొదటి పేజీ తరువాయి..

బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. యువత కేరింతలతో కళాబృందాల డప్పు వాయిద్యాలు యాత్రకు మరింత ఉత్సాహం అందించాయి. ముదిరాజ్ ,మున్నూరు, కాపు యాదవ ,గౌడ పద్మశాలి వంటి పలు బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇస్తున్న రిజర్వేషన్లపై వారు సంతోషం వ్యక్తం చేశారు. పాదయాత్ర అనంతరం వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్లో జరిగిన సభలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ప్రజల హక్కుల పరిరక్షణకు సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఓట్లు అడిగే బిచ్చగాడు బిజెపి వాళ్లు అని టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ జనహిత పాదయాత్రలో భాగంగా టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేవుడి పేరుతో ఓట్లు అడిగే బీజేపీ వాళ్లను బిచ్చగాళ్ళుగా ఆయన అభివర్ణించారు. మతం, కులం పేరుతో బిజెపి రాజకీయాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు దేవుని పేరుతో ఓట్లు అడగలేదని, ప్రజలకు తెలిసిన పనులను చెప్పి ఓట్లు అడుగుతామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బండి సంజయ్ కి సవాల్ చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బిజెపి ఎంపీ బండి సంజయ్ కి మహేష్ గౌడ్ సవాల్ విసిరారు. కిషన్ రెడ్డి రామ్మోహన్ రావు లాంటి బిజెపి పెద్దలకు భయపడి బండి సంజయ్ బీసీల గురించి మాట్లాడడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిందని త్వరలో వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో ఆ హామీని నెరవేస్తామని తెలిపారు. మీ రక్తంలో బీసీ రక్తం ఉంటే బీసీ రిజర్వేషన్లపై మాట్లాడు మీకు దమ్ముంటే ప్రధాని మోడీ దగ్గరికి వెళ్లి మాట్లాడు అని బండి సంజయ్ ను ఉద్దేశించి అన్నారు. కెసిఆర్ ఆయన కుటుంబం చేసిన అవినీతి అక్రమాలకు కచ్చితంగా శిక్ష అనుభవించక తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ కూడా జైలుకు వెళ్లక తప్పదని ఆయన అన్నారు.

## తెలంగాణలో సామాజిక న్యాయానికి ప్రాధాన్యం; మీనాక్షి నటరాజన్





తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోనీ ప్రభుత్వం సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తుందని మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు ఉచిత విద్యుత్ ఓబీసీ ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నారని చెప్పారు. దేశంలోనే మెజారిటీగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆమె అన్నారు. దేశ వ్యాప్తంగా సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో చట్టాలను తీసుకువచ్చిందని ఆమె తెలిపారు. చివరగా తాను మధ్యప్రదేశ్ నుంచి వచ్చానని భాష తెలియకపోయినా ప్రజల కళ్ళలో ఆనందం చూడడం గర్వంగా ఉందని ఆమె అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు తమ హక్కుల కోసం పోరాడాలని ఆ హక్కులకు రక్షణ కల్పించడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉందని మీనాక్షి నటరాజన్ తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేసిన పాదయాత్రలు ఆమె ప్రస్తావించారు ప్రతి గ్రామాన్ని ఆయన సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారని తెలిపారు.

### జనహిత పాదయాత్రకు జననీరాజనం...

వర్ధన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్ నుంచి వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన ఈ పాదయాత్రకు ముదిరాజ్ మున్నూరు కాపు యాదవ గౌడ పద్మశాలి వంటి వివిధ బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన బీసీ రిజర్వేషన్లపై వారు తమ సంతోషం వ్యక్తం చేస్తూ పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు పాదయాత్ర సందర్భంగా మీనాక్షి నటరాజన్ మహేష్ కుమార్ గౌడ్ తదితర నేతలు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలపై చేసిన పదునైన విమర్శలు ఆరోపణలు హైలైట్ గా నిలిచాయి. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవడం ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరు కావడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. యాత్రలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం చెప్పులతో క్యూలైన్ కట్టిన రైతన్నలు

### పిఏసిఎస్ గోదాం ఎదుట యూరియా కోసం పడిగాపులు

మల్హర్, ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల లోని పిఏసీఎస్ కార్యాలయంలోని గోదాం ముందు రైతులు యూరియా బస్తాల కోసం చెప్పులతో క్యూలైన్ కట్టి పడిగాపులు పడాల్సిన దుస్థితి మండలంలో నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూరియా కొరతతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు





పడుతుండగ తాడిచర్ల పిఏసీఎస్ సొసైటీ కి యూరియా లోడ్ వచ్చిందని సోమవారం యూరియా పంపిణి జరుగుతోందన్న విషయం తెలుసుకున్న తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల, చిన్నతూండ్ల, కొయ్యూరు, రుద్రారం, కొండంపేట తదతర గ్రామాల రైతులు ఉదయం 8 గంటల నుండే ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో పిఏసీఎస్ గోదాం ఎదుట పెద్ద ఎత్తున రైతులు బారులు తీరి తమ చెప్పులతో క్యూలైన్ కట్టి పడిగాపులు కాశారు. రైతులకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఈ సందర్భంగా పలువురు రైతులు ఆరోపించారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా రైతులు యూరియా కోసం గంటల తరబడి చెప్పులతో క్యూలైన్ కట్టి వేచి ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ముందు చూపు లేకపోవడమే రైతులకు ఈ దుస్థితి ఏర్పడిందనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

# ఎస్టీపి ఏర్పాటుకు అంచనాలు తయారు చేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### జూ పార్కులో క్షేత్రస్థాయి పరిశీలన

### వినాయక నిమజ్జన చెరువుల పరిశీలన

వరంగల్ టౌన్, ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య: జూ పార్కులో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్ టి పి)ఏర్పాటు కు అంచనాలు తయారు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ లోని జూ పార్క్ లోపల క్షేత్ర స్థాయిలో డ్రైనేజీ తో పాటు ఆర్ 1 స్మార్ట్ రోడ్, జూ పార్క్ నుండి భద్రకాళి బండ్ కు వెళ్లు నాలా ను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జూ పార్కులో ఎస్టిపి ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించి అందుకు అనుగుణం గా అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వినాయక నిమజ్జన చెరువు పరిశీలన వినాయక నిమజ్జనం సందర్భం గా





బల్దియా పరిధి లో గల పద్మాక్షి చెరువు సిద్ధేశ్వర గుండం,.బంధం చెరువు, హసన్పర్తి చెరువు, చిన్న వడ్డేపల్లి చెరువు కట్ట మల్లన్న చెరువు లను కమిషనర్ పరిశీలించి తగు ఏర్పాటు చేయాలని లైటింగ్ ,మంచి నీటి వసతి, రోడ్ల మరమ్మత్తులు భారీ కెడ్ల ఏర్పాటు తదితర వసతులు కల్పిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఖిలా వరంగల్ లోని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) కు చెందిన చిల్డ్రన్ పార్కును పరిశీలించి పార్క్ అభివృద్ధి కి చేపట్టాల్సిన పనులను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ జోషి సి.ఎం.హెచ్.ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు , మాధవి లత ,కుడా ఈ ఈ బీమ్ రావు, డి ఈ లు రవి కిరణ్, శివానంద్ , కార్తీక్ రెడ్డి, రాగి శ్రీకాంత్ సతీష్ , సానిటరీ సూపర్వైజర్ గోల్కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతులను నొక్కలేరు: బిజెపి నాయకులు



వర్ధన్నపేట ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జనహిత పాదయాత్ర అడ్డుకుంటారనే కారణంతో భారతీయ జనతా పార్టీ వర్ధన్న పేట నాయకులను అరెస్టు చేసి ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్లో ఉంచు కోవడం చాలా విడ్డూరంగా ఉందని భారతీయ జనతా పార్టీ నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి, జడ సతీష్, కొండేటి సత్యం లు ఆరోపించారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతులను నొక్క లేరని ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలపై అబద్ధపు హామీలపై ప్రతిపక్ష పార్టీగా మా పోరాటం కొనసాగుతుందని భారతీయ జనతా పార్టీ నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా యాత్రలు చేపట్టడం వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని వారు చేసేది జనహిత యాత్ర కాదని జనద్రోహయాత్రాన్ని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా పనిచేయాలని మహిళలకు రూ.2500 రూపాయలు మరియు కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఆసరా పెన్షన్ల పెంపుదల. గ్యాస్ సబ్సిడీలు అందే విధంగా వారి హామీలు నెరవేర్చే విధంగా ఆలోచించి పని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. బిజెపి నాయకులతోపాటు విద్యార్థి పరిషత్ నాయకులను అరెస్ట్ చేయడం చాలా బాధాకరమని అన్నారు.

## శ్వేతార్క గణనాధునికి

# గజారోహణం

### కాజీపేట పురవీధుల్లో

## గజవాహన సేవలో గణనాథుడు

కాజీపేట ఆగస్టు 25 మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రం ఆధ్వర్యంలో కాజీపేట పురవీధుల్లో స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ ఉత్సవమూర్తులను గజవాహన సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ కాషాయం జెండాను ఊపి ప్రారం భించారు. ఈ సందర్భంగా జక్కుల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కాజీపేటలో రెండవసారి ఈ గజారోహణ ఊరేగింపును నా ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా గర్వకారణం అని ఆయన తెలిపారు. శ్రీమతి భ్రమరాంబ కూచిపూడి నృత్య కళాశాల నుండి కోలాట నృత్య ప్రదర్శనలు మరియు దేవాలయ కార్యకర్తలు చే భక్తులచే కోలాటాల నడుమ ఊరేగింపు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు సునీత, మహేశ్వరి, ఉమాదేవి, కళ్యాణి శర్మ, కవిత, భాస్కర రావు, గంగుల రాజిరెడ్డి, తుమ్మ శ్రీనివాస్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు. అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ యొక్క ఊరేగింపు నిర్వహించడం జరిగింది. దేవాలయంలో జరిగే ప్రతి పెద్ద ఉత్సవంలో ఈ యొక్క గజా వాహన సేవ ఉంటుందని ఆయన తెలిపారు. దేవాలయంలో పూజా కార్యక్రమాలు, ఊరేగింపు అనంతరం దేవాలయంలో ఉన్నటువంటి అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించారు.

## నవరాత్రి ఉత్సవాలని శాంతి భద్రతలతో జరుపుకోవాలి

### దామర ఎస్ ఐ కొంక అశోక్



దామెర సూర్య(మేజర్ న్యూస్): వినాయక నవరాత్రి ఉత్సవాలని శాంతియుతంగా జరుపుకోవాలని దామెర ఎస్ఐ కొంక అశోక్అన్నారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు సోమవారం ఏర్పాటుచేసిన శాంతి కమిటీ సభ్యుల సమావేశంలో పై వ్యాఖ్యలు చేశారు. సిబ్బందితో కలిసి శాంతి కమిటీ సమావేశాన్ని పోలీస్ స్టేషన్ ఆవరణం లో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గణేష్ విగ్రహ నిర్వాహకులకు ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ గురించి, విద్యుత్ అనుమతులు, సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లు,భద్రతా చర్యలు మరియు మండపం ప్రాంతంలో అనుసరించాల్సిన పద్ధతులు చేయకూడని పనుల గురించి వివరించి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న చెన్నారం ప్రజలు



వర్ధన్నపేట ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య:వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామంలో యువకులు గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి చేన్నారం ఊరు మధ్య నుండి వెళుతున్న ఇసుక ట్రాక్టర్లను ఆదివారం అర్ధరాత్రి అడ్డుకున్నారు. ప్రతిరోజు వందల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు అర్ధరాత్రి నుండే మొదలై తెల్లవారే వరకు వెళ్తున్నాయని దీనివల్ల పెద్ద పెద్ద శబ్దాలతో భారీ సంఖ్యలో ట్రాక్టర్లు వెళ్లడం వల్ల కనీసం నిద్ర కూడా పోలేక పోతున్నామని రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు యువకులు ఒక టీం గా ఏర్పడి రోడ్డుపై బైఠాయించి ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్నారు. జాతీయ రహదారి 563 పై ఇసుక అక్రమ రవాణాపై ఆంక్షలు, చెక్ పోస్టు ఉండడంతో పోలీసు వారు నిత్యం నిఘా పెట్టడంతో పోలీసు వారికి చిక్కకుండా ఈ విధంగా దొంగ దారిని ఎంచుకొని గ్రామస్తులను ఇబ్బం దులకు గురి చేస్తున్నట్టు గ్రామస్తులు వాపోతున్నారు. తెల్లవారుజామున మూడు గంటల నుండి సుమారు రెండు వందల ట్రాక్టర్లు పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ వెళుతుండడంతో ఆ టైంలో రోడ్డు మీదికి రావాలంటేనే భయంగా ఉందని బయటికి వెళ్లాలంటేనే ఏం జరుగుతుందో అన్నా భయం వెంటాడుతుందని గ్రామస్తులు ఆవేదన చేందుతున్నారు. అక్రమ ఇసుక రవాణని నిరోధించి మా గ్రామ రోడ్లను ఆరోగ్యాలను కాపాడాలని చెన్నారం గ్రామ ప్రజలు యువకులు పోలీస్ శాఖ వారిని కోరుతున్నారు.



# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

**విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**పండుగలను భక్తి భావంతో నిర్వహించు కోవాలి**

**గణేష్ నవరాత్రి ఉత్సవాల వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**




ములుగు సూర్య ప్రతినిధి, ఆగస్టు 25, మేజర్ న్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాల వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.కోరారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఉత్సవ కమిటీ సభ్యులతో, ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సర అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యుత్, మున్సిపల్, పంచాయతీ, పోలీస్ సిబ్బంది సమన్వయంతో ములుగు జిల్లా కేంద్రం తో పాటు ఏటూరు నాగారం లోని ముళ్ళకట్ట, రామన్న గూడెం, మంగపేట మండలాల్లో లో-లెవెల్ లో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనానికి వెళ్లే రూట్లలో విద్యుత్ తీగల విషయంలో ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రూట్ క్లియరెన్స్ సమర్పించాలని అన్నారు. వేడుకల కోసం లైటింగ్, శానిటేషన్, బ్లీచింగ్ వంటి పనులను మున్సిపల్, పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో వైద్యాధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో షిఫ్ట్ ల వారీగా ఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. లైఫ్ జాకెట్స్ సిద్ధంగా ఉంచాలన్నారు. విద్యుత్, ఇర్రిగేషన్, అగ్నిమాపక, వైద్య



శాఖ తదితర శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. చెరువుల వద్ద రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున క్రేన్ల సంఖ్యను పెంచి ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మత్స శాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ చే ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. నవరాత్రి ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునేలా ఏర్పాట్లను చేసుకోవాలని, పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకొని అధికారులకు ఉత్సవ కమిటీ నిర్వాహకులను కోరారు. ఈ సందర్భంగా ఎస్ పి శబరిష్ మాట్లాడుతూ ఈసారి గణేష్ విగ్రహాల ఏర్పాటు నిర్వాహకులు పోలీస్ వెబ్సైట్లో గణేష్ మండపం పూర్తి వివరాలు నమోదు చేయాలని, తద్వారా వారికి తగిన సేవలు అందుతాయని తెలిపారు. నిమజ్జన ప్రాంతాలైన చెరువుల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో మండపాల నిర్వాహకులు అందుబాటులో ఉండాలని సూచించారు. వాతావరణం కలుషితం కాకుండా ఉండేందుకు మట్టి వినాయకులు ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలని, డీజే సౌండ్ సిస్టం అనుమతించకూడదని, మండళ్లు ఏర్పాటు చేసిన చోట్ల, సౌండ్ సిస్టం, నిమజ్జన సమయంలో భక్తి భావనతో కూడిన పాటలను మాత్రమే వేసే విధంగా చూడాలని కోరారు.గత ఉత్సవాలు అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసువారితో సహకరించాలని కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డి ఎస్ పి రవీందర్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో ఉంచొద్దు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్**



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 25, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లో ఉండకుండా వాటిని త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజలు జిల్లా కలెక్టర్ కు అర్జీలను అందించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు తమ అభిప్రాయాలను, సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధికారులను అర్జీలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు చెప్పిన అభిప్రాయాలను కలెక్టర్ వింటూ వినతి పత్రాల్లోని అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 177 అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై వి గణేష్, డిఆర్డిఓ మేన శీను, హనుమకొండ ,పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె.నారాయణ, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తాం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 25, మేజర్ న్యూస్: ప్రజల సమస్యలను పరితగతిన పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు (రెవెన్యూ) బెన్షా లోమ్,( స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలసి కలెక్టర్ ప్రజల వద్ద నుండి 74 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల ను సంబంధిత అధికారులకు పంపి సమగ్రంగా పరిశీలించి పరిష్కరించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రీవెన్స్ డే లో జనగామ, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్, డిఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ కొమరయ్య, కలెక్టరేట్ ఏ.వో. శ్రీకాంత్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్, ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య: ప్రజా ఫిర్యాదులను త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమర్పించిన వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమానికి 151 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 58, జిడబ్ల్యూ ఎంసీ 30, గృహ నిర్మాణ శాఖ 12, సహకార శాఖ 7, పౌర సరఫరాల శాఖ 5, ఇతర శాఖలకు సంబంధించిన 39 ఫిర్యాదులు వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడమాట్లాడుతూసమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి





కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు మానవీయ కోణంలో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిబిసిడిఓ పుష్పలత, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 25, మేజర్ న్యూస్: ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వస్తున్న ఓపి, ఐపీ సేవలు, డెలివరీ కేసుల గురించిన వివరాలను వైద్యాధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. లేబర్ రూమ్ ను పరిశీలించి ఎంతమంది వైద్యులు సిబ్బంది, షిఫ్టుల వారిగా విధులు నిర్వర్తిస్తారని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఎమర్జెన్సీ కేసులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తారని, డెలివరీ అయిన తర్వాత ఎన్ని రోజులకు డిశ్చార్జ్ చేస్తారని, సెక్షన్ ఆపరేషన్లు, హై రిస్క్ కేసుల ట్రీట్మెంట్ గురించి కలెక్టర్ ఆరా తీశారు. అదేవిధంగా ఎక్స్ రే యూనిట్ ను పరిశీలించారు. పలు వార్డులను సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను గురించి బాలింతలు, గర్భిణీలతో కలెక్టర్ మాట్లాడి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలకు వైద్యులు సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా



మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. హై రిస్క్ కేసులకు జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణీలు బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకునే విధంగా, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించేలా వైద్యులు సలహాలు సూచనలు చేయాలన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.







# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం లో అలసత్వం తగదు

### జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### బల్దియా ప్రధాన కార్యాలయం లో గ్రీవెన్స్ కార్యక్రమం

### ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కమిషనర్

వరంగల్ టౌన్, ఆగస్టు 25 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం లో అలసత్వం తగదని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ (ప్రజావాణి) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి , ఇన్చార్జి ఎస్ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్, రవీందర్ రాడేకర్ , డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, హెచ్ ఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి

### నిరంతర కృషి లక్ష్యం చేరుకోవడం వల్లే ఈ గౌరవం దక్కింది

### నీతి ఆయోగ్ , యాస్పిరేషన్ బ్లాకు సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### కలెక్టరేట్ లో అవార్డుల ప్రధానం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 25 మేజర్ న్యూస్: ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని నిరంతర కృషి, కేటాయించిన లక్ష్య సాధనకు కృషి చేయడం ద్వారా మన జిల్లాకు గౌరవం దక్కిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వెనుకబడిన జిల్లాల ప్రగతికి నీతి ఆయోగ్ ప్రకటించిన యాస్పిరేషన్ బ్లాకు సంపూర్ణత అభియాన్





కార్యక్రమంలో జిల్లాకు రాష్ట్ర స్థాయిలో సిల్వర్, బ్రాన్జ్ మెడల్స్ సాధించిన సందర్భంగా అధికారులకు, సిబ్బందికి అవార్డుల ప్రదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్ధవంతంగా సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకున్నామని, ఇదే కృషి కొనసాగిస్తే బంగారు పతకం వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో పని చేసిన సిబ్బందిని, అధికారులను అభినందించారు. మన జిల్లా యాస్పిరేషన్ నుండి ఇన్స్పిరేషన్ జిల్లా కావాలని ఆయన తెలిపారు.నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా విద్య, ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, సామాజిక సంక్షేమం వంటి ఆరు ముఖ్య సూచికలపై 100 శాతం అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం చేపట్టబడిందని తెలిపారు. జిల్లా ఈ ఆరు సూచికలలో మూడు సూచికలపై నూరు శాతం సంపూర్ణత సాధించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. పలిమెల, మహా ముత్తారం



మండల బ్లాక్ స్థాయిలో ఐదు సూచికలను విజయవంతంగా పూర్తి చేసి ఆకాంక్షిత బ్లాకులలో అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు. నీతి ఆయోగ్ బృందాలు చేసిన సమీకరణాల ఆధారంగా రాష్ట్ర స్థాయిలో మన జిల్లా ను అవార్డు కోసం ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ అవార్డు రావడం జిల్లాలోని అధికార యంత్రాంగం, మండల అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది ప్రజల చొరవకు గుర్తింపు అన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేశారని, ప్రతి సూచికపై కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. అవార్డు మనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అభివృద్ధిలో స్థిరత్వం ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ఆ దిశగా ముందుగానే ప్రణాళికలు రూపొందించి, సమర్ధవంతంగా అమలు చేస్తే మరింత ప్రగతి సాధించవచ్చన్నారు.భవిష్యత్తులో జిల్లా అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబడేలా చర్యలు కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. అనతరం ఆయా విభాగాల అధికారులకు సిబ్బందికి మేమేంటోలు, ప్రశంసా పత్రాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీఓ బాబూరావు, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డిఆర్డీఓ బాలకృష్ణ, డీఈఓ రాజేందర్, పశు సంవర్ధక శాఖ డిడి డా కుమారస్వామి, వ్యవసాయ అధికారి బాబు రావు, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, ఆయా బ్లాకు మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగకు మట్టి వినాయకులనే పూజిద్దాం

**వివిధ రంగులతో, విష రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజకు వినియోగించరాదు**

**రంగు రంగుల విగ్రహాలు అత్యంత ప్రమాదకరం**

**నిమజ్జనంలో జలజీవరాశులకు హాని చేస్తాయి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఆగస్టు 25 మేజర్ న్యూస్: వినాయక చవితి పండుగ రోజున పూజకు మట్టి ప్రతిమ లను వినియోగిస్తూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పిలుపునిచ్చారు.సోమవారం కలెక్టర్ కార్యాలయం లోని సమావేశపు హాల్ లో అదనపు కలెక్టర్(రెవెన్యూ) బెన్షా లోమ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేశ్ కుమార్ లతో కలిసి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలన్న ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించారు.వినాయక చవితి పండుగ పురస్కరించుకుని పూజకు ఉపయోగించే మట్టి వినాయక ప్రతిమలను కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ కు మట్టి వినాయక ప్రతిమ లనే వినియోగించి జల కాలుష్య నివారణకు సహకరించాలన్నారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ సునీత ఆధ్వర్యంలో సరఫరా చేసిన రెండు వేల మట్టి వినాయక విగ్రహాలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ సహకారంతో పంపిణీ చేస్తున్నామన్నారు. పాలకుర్తిలో 300 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశామని, స్టేషన్ ఘన్పూర్ లో 500, కలెక్టర్ కార్యాలయంలోను, జనగామ మున్సిపాలిటీ ద్వారా మిగతా ప్రతిమలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.రంగుల వినాయక ప్రతిమలను నిమజ్జనం రోజున నీటిలో వేయడం ద్వారా నీటిలోని క్రిమి కీటకాలు చనిపోయే ప్రమాదం ఉన్నందున మట్టి ప్రతిమల ను వినియోగించి జల కాలుష్య నివారణలో భాగస్వాములు కావాలన్నారు. అంతేగాక గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో మండపాల వద్ద విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని, ఎటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ వెంట పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ ప్రొఫెసర్ మానస, జిల్లా బిసి సంక్షేమాధికారి రవీందర్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.





## రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే విడుదల చేయాలి

**రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షురాలు తోట పద్మ**



టేకుమట్ల ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య : రేషన్ డీలర్లకు గత ఐదు నెలలుగా విడుదల కాకుండా ఆగిపోయిన కమిషన్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షురాలు తోట పద్మ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సోమవారం టేకుమట్ల తహసిల్దార్ కే విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేసినట్లు రేషన్ డీలర్ల మండల అధ్యక్షురాలు తోట పద్మ తెలిపారు. అనంతరం రేషన్ డీలర్ల మండల అధ్యక్షురాలు తోట పద్మ మాట్లాడుతూ గత ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఐదు నెలల కమిషన్ విడుదల చేయకుండా సంబంధిత అధికారులు కాలయాపన చేస్తున్నారని అధికారులు స్పందించి వెంటనే కమిషన్ డబ్బులు విడుదల చేయాలని ఆమె కోరారు. మండల వ్యాప్తంగా 24 రేషన్ డీలర్ షాపులు ఉన్నాయని, డీలర్లకు కమిషన్ విడుదల కాక , ఏ నెలకు ఆనెల కమిషన్ డబ్బులు విడుదల చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేషన్ డీలర్ల సమస్యపై స్పందించి స్థానిక తహసిల్దార్ కే విజయలక్ష్మి సంబంధిత అధికారులతో చర్చించి కమిషన్ డబ్బులు విడుదల అయ్యేవిధంగా కృషి చేయాలని రేషన్ డీలర్ల మండల అధ్యక్షురాలు తోట పద్మ కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు జి సుజాత, ఆకునూరి ఓదేలు, కే రవీందర్, వి శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజావాణికి 51 ఫిర్యాదులు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 25 (మేజర్ న్యూస్ సూర్య): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 51 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 20, గృహ నిర్మాణ శాఖ 10, పెన్షన్ 2, ఉపాధి కల్పన 2, ఇతర శాఖలకు సంబంధించినవి 17 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు మానవతా దృక్పథంతో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

### అధికారులు సిబ్బంది విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

### మండపాల వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 25, మేజర్ న్యూస్ : ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినాయక చతుర్థి సందర్భంగా ఈ నెల 27 నుండి సెప్టెంబర్ 6 వరకు 11 రోజులపాటు ఉత్సవాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టేందుకు సమన్వయ సమావేశం నిర్వహించారు. సమన్వయ సమావేశంలో అదనపు కలెక్టర్లు బెన్షా లోమ్, పింకేష్ కుమార్, డిసిపి రాజ మహేంద్ర నాయక్ తో ఉత్సవాల నిర్వహణపై కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో వినాయక చతుర్థి, నిమజ్జనం వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ముందుగా ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి విధులను కేటాయించాలన్నారు.రోడ్లు భవనాల శాఖ అధికారులు బారికేడ్స్ పటిష్టంగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని, మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.జిల్లాలో సహృద్భావ వాతావరణం లో ఈ వేడుకలు జరుగుతాయని, భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేడుకల నిర్వహణ సజావుగా జరిగేలా ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులతో పర్యవేక్షణ చేపట్టాలన్నారు.నిమజ్జనం చేయు ప్రాంతాల వద్ద పోలీస్ అధికారులు భద్రతను పెంచాలన్నారు. రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు విధులు నిర్వహించి నిమజ్జన ఏర్పాట్లను సీసీ కెమెరాల తో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పంచాయతీ సిబ్బంది ,నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్బి అధికారులు క్రేన్ ఏర్పాటు చేయాలని, ఇద్దరు డ్రైవర్ లను సిద్ధం చేసుకోవాలని సూచించారు.మండపాల నిర్వాహకులు మండపాల వద్ద తడి,పొడి చెత్త సేకరణకు డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతిరోజు చెత్త తరలింపు జరగాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రథమ చికిత్స కొరకు శిబిరం ఏర్పాటు చేయాలని, అంబులెన్స్ ను సిద్ధం చేసుకోవాలని సూచించారు.నిమజ్జనం రోజున గణేష్ విగ్రహాల ను నిమజ్జన ప్రాంతాలకు తరలించే వాహనాల పర్యవేక్షణ చేపట్టాలని ఆ ప్రాంతంలో లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రూట్ మ్యాప్ ను ముందుగా సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాప్ లు మూసివేయాలని ఆదేశించారు.మున్సిపల్ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు త్రాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అగ్నిమాపక శాఖ అగ్నిమాపక వాహనం తో సిద్ధంగా ఉండాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల వద్ద మత్స్య శాఖ 20 మంది గజ ఈత గాళ్ళ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ తరపున తగిన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు డిసిపి రాజమహేంద్ర నాయక్ తెలిపారు. మండపాల వద్ద సి.సి.కెమెరాలు ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి, ఆ శాఖ సిబ్బంది ద్వారానే పవర్ వైర్లు విద్యుత్ కనెక్షన్, ఏర్పాటు చేయించాలన్నారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను ఎం.సి.పి నిఅమర్చుకోవాలన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు. మంటపాల వద్ద డీ.జే సౌండ్లను వినియోగించవద్దని తెలిపారు. మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా కృషి చేయాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాలు సహకరించాలని అన్నారు . సమన్వయ సమావేశంలో జనగామ స్టేషన్గన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్ డిఎస్ వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొమరయ్య ,డి.పి.ఓ. స్టేషన్గన్పూర్ ఏ.సి.పి. భీమ్ శర్మ ,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ,ఆర్ అండ్ బి ఈఈ స్వరూప, వైద్యశాఖ అధికారి మల్లికార్జున్ రావు వివిధ శాఖల అధికారులు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకి ఆర్థిక సహాయం

### మహా ఆది సేవా సంస్థ సభ్యులు డాక్టర్ విజయకుమార్



వర్ధన్నపేట ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య: మాదిగ నిరుపేద విద్యార్థులు ఉన్నతమైన చదువులు ఆర్థిక మేసులుబాటు లేక చదువు ఆగిపోకూడదని డాక్టర్ అల్వాల విజయకుమార్ అన్నారు. మహా ఆది సేవ సమితి(మాస్) పేద విద్యార్థులకి ఆర్థిక సహాయం చేయడం లో భాగంగా సోమవారం విద్యార్థి స్వస్థలం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన నిరుపేద తండ్రిని కోల్పోయిన అనాథ విద్యార్థి బరిగల కావేరి వరంగల్ జిల్లా వాగ్దేవి కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతుండగా ఫీజు, బుక్స్ నిమిత్తం మాస్ సంస్థ పెద్దలు డాక్టర్ అల్వాల విజయ్ కుమార్, డాక్టర్. సీనపెల్లి విక్రమ్ కుమార్, డాక్టర్ శివ శంకర్, డాక్టర్ సినపల్లి హరీష్, గాయల సుమన్, జోగుల సంపత్. విద్యార్థి బరిగల కావేరి ఇంటికి వెళ్లి రూ.10,000లు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ పిలుపైన పే బ్యాక్ టు ది సొసైటీ సిద్ధాంతం మీద మాస్ సంస్థ గత 5 సంవత్సరాలుగా మాదిగ కులానికి చెందిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో 205 మాదిగ విద్యార్థులకి సహాయం చేయడం జరిగినదనీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఇప్పటివరకు మొత్తం రూ. 25,88,208 రూపాయల సహాయం చేసినట్లు తెలిపారు. ఆర్థిక మేసులుబాటు లేక చదువు ఆగిపోకూడదని దళిత కుటుంబంలో పుట్టి ఉన్నత విద్యాభ్యశించి వివిధ హోదాలలో ఉద్యోగం చేస్తున్న అంబేద్కర్ వాదులు మాస్ లో సభ్యులుగా చేరి నెల నెల చందాలు వేసుకొని‘ మాస్ ‘ రిజిస్టర్డ్ సంస్థ ద్వారా పేద పిల్లల చదువుకి అవసరమైన సహాయం చేయడం జరుగుతంది అని తెలియచేసారు. ఎవరైనా పేద మాదిగ విద్యార్థులు ఉన్నత విద్యకై ఆర్థికపారమైన ఇబ్బంది ఉన్న , పేద విద్యార్థులకి సహాయం చేయదలచిన దాతలు క్రింద నెంబర్ 9010730380 కి కాల్ చేయగలరని తెలిపారు.



# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

గీసుగొండ ఆగస్ట్ 25 మేజర్ న్యూస్ (సూర్య) మండలం లోని ఊకల్ గ్రామానికి చెందిన నాకిన పోయిన ఎల్లమ్మ, బీతినేని సుభద్ర,సిందే రాజేశ్వరరావు గార్ల కుటుంబాలను బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, డా. పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపారు.నాకిన బోయిన ఎల్లమ్మ,సిందే రాజేశ్వర్ రావు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చొక్కం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శంకర్రావు,పరకాల అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్,గీసుకొండ మండలం మాజీ వైస్ ఎంపీపీ కామణి భాస్కర్, కోశాధికారి తిరుపతిరెడ్డి,శక్తి ఇన్చార్జ్ నెంబర్ ఏడాకుల రాజిరెడ్డి, మండల స్థానిక ఎలక్షన్ ఇంచార్జ్ గడ్డమీది బాలరాజు,గట్ల బిక్షపతి,మాడిశెట్టి రాము, ఆకుల వెంకన్న,సింగిరెడ్డి అనిల్, దూడల శ్రీకాంత్, మడిశెట్టి లక్ష్మణుడు,అనుముల రాకేష్ సోషల్ మీడియా ఇంచార్జి శివ తదితరులు పాల్గొన్నారు.

### డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసుల

# సమస్యలు పరిష్కరించండి

### కలెక్టర్ కార్యాలయం ముందు బాధితుల ఆందోళన




గోవిందరావుపేట ఆగస్టు 25 (మేజర్ న్యూస్ సూర్య): గోవిందరావుపేట మండలంలోని పసర గ్రామ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీవాసులు కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు పొదిల్ల చిట్టిబాబు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి పూర్తి అయి 8 సంవత్సరాల అవుతుందని, ఇప్పటి వరకు కాలనీవాసులకు కరెంటు స్తంభాలు లేక తీగలు లేక కరెంటు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేకమార్లు ఎమ్మెల్యేని, మంత్రిని, కలెక్టర్లను అనేక మందిని కలిసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని, కాలనీవాసుల బాధలు ఎవరు వినిపించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యలను పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు చేసి వాళ్లకు కరెంటు వచ్చేంతవరకు అండగా ఉంటామని చిట్టిబాబు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేంపల్లి శీను, ముక్క వరలక్ష్మి, నీలవేణి, భైరబోయిన నరేష్, బండ సారమ్మ, ఫాతిమా, దుర్గమ్మ, భైరమైన శీను, చెరుకుల సరూప, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలనే పూజించాలి



## మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### కలెక్టరేట్ లో కలెక్టర్ చేతుల మీదుగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన అధికారులు



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 25, మేజర్ న్యూస్: వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుతాయని, అందుచేత కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణం పట్ల ప్రజల్ని చైతన్యపరిచే విధంగా గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతులను ప్రతిష్టించి పూజిద్దాం అనే నినాదంతో రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాల పంపిణి కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అధికారులు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షించాలని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలని చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లైస్ గోదాం ఇన్చార్జ్ గా ప్రేమ్ కుమార్



చిట్యాల, ఆగస్టు 25 మేజర్ న్యూస్: పౌర సరఫరాల శాఖ ఎం ఎల్ ఎస్ పాయింట్ గోదాం ఇన్చార్జిగా బందెల ప్రేమ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న సివిల్ సప్లై గోదాం ఇన్ చార్జ్ గంగాధరి రాజు హన్మకొండకు గ్రేడ్ వన్ ఆఫీసర్ పౌరసర శాఖకు బదిలీపై వెళ్లారు. అతని స్థానం లో మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ప్రేమ్ కుమార్ కు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించడంతో సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### అధికారులకు మట్టి గణపతుల పంపిణీ చేసిన కలెక్టర్

### మట్టి గణపతి విగ్రహాలను పూజించాలనే పోస్టర్ ఆవిష్కరణ

వరంగల్, ఆగస్టు 25, మేజర్ న్యూస్ సూర్య: నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే పూజించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. కలెక్టరేట్లో సోమవారం మట్టి గణపతి విగ్రహాలను పూజించాలనే పోస్టర్ ను ఆవిష్కరించి, అధికారులకు, ఉద్యోగులకు మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా





బస్ స్టాపులు, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో వాల్ పోస్టర్లను ప్రదర్శన చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతులను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నిర్వహిస్తున్నదని కలెక్టర్ తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. తెలంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రెండు వేల మట్టి గణపతులను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ సునీత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబంలా కలిసి పని చేస్తేనే ఇండస్ట్రీ అభివృద్ధి

### కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ నుండి బస్సు సర్వీసు ప్రారంభం

### జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి,కలెక్టర్ సత్య శారద

గీసుగొండ ఆగస్ట్ 25 మేజర్ న్యూస్ (సూర్య): మేనేజ్మెంటు ఉద్యోగులు ఓ కుటుంబంలా కలిసి పనిచేస్తేనే ఇండస్ట్రీ అభివృద్ధి చెందుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.సోమవారం కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ నుండి వరంగల్ బస్టాండ్ కు వరంగల్ బస్టాండ్ నుండి కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ వరకు ఆర్టీసీ బస్సు సేవలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయా ఊకల్ హవేలీ, కోనయమాకుల, .దర్మారం,జాన్ పీర్, వరంగల్ బస్టాండ్ మీదుగా వెళ్తుందని అన్నారు.టెక్స్ టైల్ పార్క్ లో పనిచేస్తున్న కార్మికులు,సిబ్బందితో పాటు





సమీప గ్రామ ప్రజలకు బస్ సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్నదని, ఉచిత బస్సు సర్వీస్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడితేనే పరిశ్రమల అభివృద్ధి వేగవంతమవుతుంది అన్నారు.ఇండస్ట్రీ విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.ప్రజా అవసరాల మేరకు రవాణా శాఖతో చర్చించి బస్ సర్వీస్ ఏర్పాటు చేస్తామని,భవిష్యత్తులో మరిన్ని మార్గాల్లో కొత్త బస్సులను అందించే దిశగా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో గీసుకుండా తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్,కంపెనీ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ప్రజాహిత యాత్ర వ్యతిరేకిస్తున్నాం

## వర్ధన్నపేట బీజేపీ ఎస్టీ మోర్చా నాయకులు గుగులోత్ తేజనాయక్



వర్ధన్నపేట ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య: లగచర్ల ఫార్మ్ కంపెనీలకు లంబాడీలు భూములు ఇవ్వలేదనే అక్కసుతో రాష్ట్రంలో 35 లక్షల జనాభా కలిగిన లంబాడీలకు కేబినెట్లో ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితమంగా వివక్ష చూపుతోందని బీజేపీ జిల్లా ఎస్టీ మోర్చా నాయకులు గుగులోత్ తేజ నాయక్ ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోయలకు, లంబాడీల మధ్య చిచ్చు పెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రకు తెరలేపారని తేజా నాయక్ ఆరోపించారు. లంబాడా ఓట్లతో గెలిచిన రేవంత్ రెడ్డి సర్కార్ ఎస్టీ రిజర్వేషన్లలో లంబాడీలను తొలగించాలని చూడడం అవివేకమని తేజా నాయక్ మండిపడ్డారు. ఈ విషయమై హైకోర్టులో కేసులు పెట్టించి లంబాడిలను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆరోపించారు. లంబాడిలకు కూడా ఆత్మ గౌరవం ఉంటుందని, ఈ దేశానికి దారి లేని రోజుల్లో దారులు కనిపెట్టారని, రవాణా లేకపోతే పశువులన్నీ రవాణా సాధనాలుగా చేసుకుని అన్నం పెట్టినటువంటి లంబాడి జాతిని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 32 గిరిజన తెగలలో జనాభా 10% అయితే అందులో ఏడు శాతం ఒకే భాష మాట్లాడే లంబాడీలు ఉన్నారని తేజా నాయక్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు, భద్రాచలం శాసన సభ్యులు వెంకట్రావ్ ల చేత సుప్రీమ్ కోర్ట్ లో కేసులు వేపించి లంబాడిలను ఎస్టీ రిజర్వేషన్ల చట్ట భాద్దత నండి తొలిగించాలని రిట్ పిటిషన్ వేపించారని తేజా నాయక్ ఆరోపించారు. తద్వారా లంబాడిలకు అన్యాయం చెయ్యాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తుంది అని తేజ నాయక్ అన్నారు. ఈ విధంగా కాంగ్రెస్ పార్టీ కేసులు వేయించి బహిరంగంగా ఒప్పుకోలేని దుస్థితి రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదని ఆయన అన్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తులు ఒక లంబాడాలకు అన్యాయం చెయ్యాలని చూడడం దారుణం అని అన్నారు. లంబాడీ జాతికి ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ లంబాడీలు అత్యధికంగా ఉన్న వర్ధన్నపేటలో చేపట్టిన ప్రజా హిత పాదయాత్రను బీజేపీ మండల పార్టీ తరపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని తేజ నాయక్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ఎస్టీ నాయకులు గుగులోతు లక్పతి,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు భూక్యా శ్రీనివాస్,మండల పార్టీ కార్యవర్గ సభ్యులు నార్యా నాయక్,ఎస్టీ మోర్చా మండల నాయకులు భూక్యా యాఖూబ్,భూత్ అధ్యక్షులు గుగులోతు దేవేందర్,శక్తి కేంద్రం ఇన్చార్జి వినోద్, జిల్లా మహిళా మోర్చా మాజీ కార్యదర్శి గుగులోతు సునీతా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిననిందితుడు అరెస్ట్



### ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్

వెంకటాపురంనూగూరు, ఆగస్టు 25, సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం లొప్రభుత్వ ఉద్యోగాలుకల్పిస్తానని నిరుద్యోగ యువతను నమ్మబలికి రూ.72 లక్షల వరకు మోసం చేసిన నిందితుడు తేజవత్ అనీల్ నాయక్ అలియాస్ కేతన్ (ఖమ్మం జిల్లా, కవిరాజ్ నగర్) ఏటూరునాగారం పోలీసుల చేతిలో చిక్కాడు. సోమవారం నిందితుని అరెస్టు వివరాలను ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారంవెంకటాపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ కొప్పుల తిరుపతి రావు సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో బస్ స్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని తనిఖీ చేయగా అతడు తేజవత్ అనీల్ నాయక్ అని తెలియడంతో. వెంటనే సమాచారం అందుకున్న వెంకటాపురం సి.ఐ అక్కడకు చేరుకొని కేసు నంబర్ 163/2025 యు/ఎస్420 ఐపిసి లో నిందితున్ని నిర్ధారించి పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించడం జరిగింది 2019లో వెంకటాపురం ప్రాంతానికి చెందిన ఒక మహిళకు ట్రాన్స్కోలో ఉద్యోగం ఇప్పిస్తానని నఖిలీ ఐడీ కార్డులు, నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు చూపించి మోసం చేశాడని, ఆమె పరిచయాల ద్వారా మరికొందరిని నమ్మించి 2020–2022 మధ్యకాలంలో కలిపి రూ.72 లక్షల నగదు వసూలు చేసినట్టు తెలిపారు. ఆ తర్వాత బాధితులు పలుమార్లు కలవడానికి ప్రయత్నించినా అతను తప్పించుకు తిరిగినట్లు పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఆగస్టు 16న కేసు నమోదు కాగా, ప్రస్తుతం మళ్లీ రెండు నకిలీ ఉత్తర్వులతో ప్రజలను మోసం చేయడానికి వచ్చిన అతడిని పోలీసులు పట్టుకోవడం జరిగింది ప్రభుత్వ ఉద్యోగాలను కేవలం అధికారిక వెబ్సైట్ల ద్వారానే ప్రకటిస్తారు.

వ్యక్తులు లేదా ఏజెన్సీలు హామీ ఇస్తామని చెప్పి డబ్బులు అడిగితే నమ్మొద్దు. మోసపూరిత వ్యక్తుల వలలో పడవద్దని . ఎవరికైనా ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సూచించడం జరిగింది.



# మట్టి వినాయకుడితో పర్యావరణానికి మేలు

గోవిందరావుపేట, ఆగస్టు 25 (మేజర్ న్యూస్ సూర్య): మట్టి వినాయకులతో పర్యావరణానికి మేలు జరుగుతుందని వందన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో గల వందన స్కూల్ నందు మట్టి వినాయకుల ప్రాముఖ్యత తెలుపుతూ మట్టి వినాయకులను తయారు చేస్తూ వినాయక చవితి పండుగ ప్రాముఖ్యతను పిల్లలకు తెలిపిన ప్రధానోపాధ్యాయులు డి సంతోష్ 27 తేదీన బుధవారం రోజున జరగబోయే వినాయక చవితి ప్రాముఖ్యతను పండగ విశేషాలను పిల్లలకు తెలుపుతూ మట్టి ప్రతిమల వల్ల కలిగే మంచిని వివరించినారు. భారత దేశంలోనే అతి ముఖ్యమైన పండుగలలో కులమత బేధాలు లేకుండా హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అని తారతమ్యాలు లేకుండా చేసుకునే ఏకైక పండుగ వినాయక చవితి పండగ అని ఇలాంటి పండగ దేశంలోనే ఎంతో ఘనత ఉందని విద్యార్థిని విద్యార్థులకు తెలిపినారు. పండగ సమయంలో రంగులు దిద్దిన ప్రతిమలు కాకుండా మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలనే వాడాలని అలా వాడడం వల్ల పర్యావరణానికి ఎలాంటి ముప్పు వాటిల్లదని పిల్లలతో మట్టి వినాయక ప్రతిమలను చేసి పూజలు జరిపించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ముచ్చటగా పాల్గొన్నారు.

# మండల సమస్యలు మీకు పట్టవా

### బిజెపి మండల అధ్యక్షులు పాగే రంజిత్ కుమార్

### స్థానిక నాయకులతో కలిసి పలు సమస్యలపై తహసీల్దార్ కు వినతి



కాటారం, ఆగస్టు 25, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలో నెలకొన్న సమస్యలు నాయకులకు అధికారులకు పట్టవా అని బిజెపి మండల అధ్యక్షులు పాగే రంజిత్ కుమార్ ఆరోపించారు. సోమవారం స్థానిక నాయకులతో కలిసి మండలంలో ఎదుర్కొంటున్న సమస్యలపై తహసిల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ కాటారం మండల కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటు చేయాలని కోరారు. భూభారతి సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి తిమ్మన్న కుంట చెరువు కబ్జాదారుల నుండి కాపాడి, వారిపై చట్ట రిత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాటారం మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లిస్టును త్వరగా విడుదల చేయాలని అధికారులు కోరారు. యూరియా కొరత లేకుండా చూడాలని, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. మండల కేంద్రంలో 50 పడకల హాస్పటల్, కూరగాయలు మార్కెట్ నో నిర్మించాలని వినతి పత్రంలో కోరినట్లు రంజిత్ కుమార్ తెలిపారు. పలు సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని లేనిపక్షంలో మండల పార్టీ పక్షాన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి, దుర్గం తిరుపతి, జిల్లెల శ్రీశైలం యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు మంత్రి సునీల్, బొంతల రవి ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు ఇంజమూరి సదానందం, ఎరుకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతి వేడుకలను
# ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

### ఐలమ్మ విగ్రహ నిర్వహణ కమిటీ అధ్యక్షులు దయాకర్

ఏటూరు నాగారం ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య: చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని చాకలి ఐలమ్మ విగ్రహ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు పర్వతాల దయాకర్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో వై జంక్షన్ లో ఇటీవల ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఆదివారం విగ్రహ నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన రజక సంఘం సభ్యులు పర్వతాల దయాకర్ ను అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షులుగా చింతలపల్లి సుమన్, ప్రధాన కార్యదర్శిగా మడిగల సురేష్, ప్రచార కార్యదర్శులుగా చింతలపల్లి విక్రం, శంకరపు కోటేశ్వరరావు, ఉప్పాల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ముక్కెర లాలయ్య (పీఎం) కార్యవర్గ సభ్యులుగా పాశం యాకయ్య, కుదురుపాక సత్యం, మాటూరు కొండయ్య, కొప్పెర్ల నారాయణ, సోమారపు సత్యనారాయణ, నల్ల తీగల రమేష్, మాదారపు నాగేష్, పుణ్యం ప్రశాంత్, పుణ్యం కిరణ్, ముక్కెర రవి, గడ్డం చిరంజీవి, ముక్కెర నరేష్ గౌరవ సలహాదారులుగా పర్వతాల సమ్మయ్య, చింతలపల్లి వెంకటేశ్వర్లు, పర్వతాల లాలయ్య, ముక్కెర లాలయ్య (లడ్డు), ముక్కెర లాలయ్య (మాజీ పెద్దమనిషి), పర్వతాల బిక్షపతి, ముక్కెర బిక్షపతి, పర్వతాల రాంబాబు, ముక్కెర నాగభూషణంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దయాకర్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహాన్ని సంవత్సరం క్రితం ఏర్పాటు చేయడం జరిగిందని, ఐలమ్మ



జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్మించడానికి తన వంతు బాధ్యతగా కార్యక్రమంను తూచా తప్పకుండా నిర్వహిస్తానని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు మెమొరండం ఇవ్వనున్నట్లు తెలిపారు. మండలంలోని రజకులు కమిటీ చేయు పనులకు అందరూ పార్టీలకు అతీతంగా హాజరై విజయవంతం చేయడానికి సహకరించాలని చాకలి ఐలమ్మ విగ్రహ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు దయాకర్ ఈ సందర్భంగా కోరారు.



# మట్టి గణపతిని పూజిద్దాం
# పర్యావరణాన్ని కాపాడుదాం

### గ్రీన్ ఇండియా జిల్లా ఇన్చార్జి అరుణ్ రావు



టేకుమట్ల ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య : ఈనెల 27 నుంచి ప్రారంభం కానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో మట్టి గణపుతులను ప్రతిష్టించి పూజించాలని, మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని గ్రీన్ ఇండియా జిల్లా ఇంచార్జ్ అరుణ్ రావు పిలుపునిచ్చారు.గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా వినాయక చవితి సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ రూపొందించిన విత్తన గణపతి ప్రతిమను టేకుమట్ల మండలంలోని స్థానిక ఎస్ ఐ దాసరి సుధాకర్ , కస్తూర్బా గాంధీ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వప్న , మండల అధికారులకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి బొంపల్లి అరుణ్ రావు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా అరుణ్ రావు మాట్లాడుతూ మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం అని పిలుపునిచ్చారు విత్తన గణపతులను పూజలు చేసిన అనంతరం ఇంటి ఆవరణలో నిమజ్జనం చేయాలని సూచించారు. దీంతో గణపతి నుంచి మొక్క మొలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ విత్తన గణపతుల ప్రతిష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అక్రమ్, శాస్త్రాల తిరుపతి, పైడిపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



### రైతులకు యూరియాను నిబంధనలు లేకుండా
# రైతుకు అందించాలి బిఆర్ఎస్ పార్టీ డిమాండ్

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు

వెంకటాపురంనూగూరు ఆగస్టు 25 సూర్య మెజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఏవో నవీన్ కుబిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల రైతులకు యూరియా సకలంలో అందించాలని నిబంధనలు లేకుండా ఒక రైతుకి రెండు బస్తాలు మూడు బస్తాలు ఐదు బస్తాలనేవి లేకుండా రైతులకు ఎంత అవసరమైతే అంత యూరియా బస్తాలు అందుబాటులో ఉంచుకొని రైతులు ఇబ్బంది పడకుండా అందించాలని మెమొరండం అందజేయడం జరిగిందిఈ మధ్యకాలంలో బ్లాక్ మార్కెట్లో 250 రూపాయలు అమ్మాల్సిన యూరియా బస్తా 300 నుండి 350 రూపాయల వరకు ఇతర రాష్ట్రాలకు భూపాలపట్నం రోడ్డు మార్గంగా మహారాష్ట్ర చత్తిస్ ఘాడ్ రాష్ట్రాలకు బ్లాక్ మార్కెట్లో ఎగుమతి చేస్తున్నారని స్థానికంగా ఉన్న రైతులు యూరియా బస్తాలు దొరక్క ఇబ్బందులు పడుతున్నారని సూచించారు ఇతర జిల్లాలకు ఇతర రాష్ట్రాలకు యూరియా తరలి వెళ్లకుండా చెక్పోస్టులు ఏర్పాటు చేసి పగడ్బందీగా తనిఖీలు చేయాలని ఉన్నత అధికారులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు, బి ఆర్ ఎస్ అధికార ప్రతినిధి డర్ర దామోదర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, ముడుంబా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్, నామన సాయి, మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి, పర్శిక పగిడిద్దరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

గీసుగొండ ఆగస్ట్ 25 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని 16 డివిజన్ ధర్మారం కి చెందిన సిలువేరు శాంతమ్మ ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న వారయి పరపతి సంఘం సభ్యులు బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యంతో పాటు కొంత ఆర్థిక సాయం అందచేశారు.కార్యక్రమంలో ధర్మారం శ్రీ వారాహి పరపతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ కు సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డు



కాటారం, ఆగస్టు 25, మేజర్ సూర్య న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రానికి చెందిన ఆదర్శ పాఠశాల కు సంబంధించిన కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషితలకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డు లభించింది. రాష్ట్ర రాజధాని లో నిర్వహించిన ఎడ్యుటెక్ ఎక్స్ పో 2025 కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా నేషనల్ ప్రిన్సిపాల్ అవార్డును కార్తికరావు, కృషితులకు ప్రధానం చేశారు. ఎడ్యు ఎక్స్ పో కార్యక్రమంలో విద్యారంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలు, ఏ ఐ ఇంటిగ్రేషన్ పై శిక్షణ తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్తీక రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో గత 36 సంవత్సరాలుగా ఉత్తమ విద్యా సేవలను అందిస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిచేలా చేస్తున్న కృషిని గుర్తించటం ప్రతిష్టాత్మకంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డును అందుకోవడం గర్వకారణం అన్నారు. ఆదర్శ పాఠశాలలో 21 సెంచరీ స్కిల్స్, ఆధునిక విద్య విధానాలు, ఉత్తమ విద్యతోపాటు క్రమశిక్షణతో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు. కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత నేషనల్ అవార్డు అందుకోవడం పట్ల ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కారణకార రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యావేత్తలు, పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి ఘనంగా సన్మానించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో
# మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ప్రసవం



వర్ధన్నపేట ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ సోమవారం వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఉదయం 11.30 నిమిషాలకు పండంటి ఆడశిశువుకు జన్మనిచ్చారు. శిశువు మూడు కిలోలు బరువు జన్మించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నర్సింహస్వామి తెలియజేశారు.ఆసుపత్రి సూపరింటెండె నరసింహ స్వామి ఆధ్వర్యంలో సిజేరియన్ గైనకాల జిస్టు డా. పుర్ణిమ, అసఫియా, డాక్టర్లు డి.విద్య, డా, పలకజ్ కుమార్, ఓటి. స్టాఫ్ శంకర్, సలీం, భాస్కర్ సిస్టర్లు రెహనా కాసర్, సుభూ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలులో
# కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



## ప్రజా సమస్యలపై బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ తహసిల్దార్ కు వినతి పత్రం

చిట్యాల, ఆగస్టు 25 మేజర్ న్యూస్: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ చందిపోట్ల కీర్తిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ర్యాలీ ని ర్వహించిన అనంతరం స్థానిక తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కీర్తిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉచిత హామీలతో మాయ మాటలు చెప్పి గద్దె నెక్కిందని, వాటన్నిటిని వెంటనే అమలు చేయాలని మండల కేంద్రం నుండి తరలించిన ఐసిడిఎస్ కార్యాలయాన్ని మండల కేంద్రానికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. నాపాక ఆలయానికి అభివృద్ధి చేయాలని, వరికోల్ పల్లి కుమ్మరీ పల్లి రైతులకు చెందిన పట్టాలు, ఎస్ బి ఐ బ్యాంక్, మున్సిఫ్ కోర్టు, ఐటిఐ కాలేజీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది నియామకం, రెవిన్యూ డివిజన్, ఫైర్ స్టేషన్ లాంటి సమస్యలను పరిష్కరించాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి, రాష్ట కార్యవర్గ



సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపురి రాజమౌళి గౌడ్, లింగంపల్లి ప్రసాద్ రావు, రవి కిరణ్, పెండెల రాజు, గొర్రె శశికుమార్, దేశెట్టి గోపాల్, మైదం శ్రీకాంత్, తీగల జగ్గయ్య, చెక్క నర్సయ్య, సయ్యద్ గాలిఫ్, మండల మొగిలి, గజనాల రవీందర్, చందు మార్త అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

## డి.ఎస్.పి సూర్యనారాయణ

కాటారం, ఆగస్టు 25, మేజర్ సూర్య న్యూస్:శాంతియుత వాతావరణం లో గణేవ్ ఉత్సవాలు జరుపుకోవాలని కాటారం డిఎస్పి సూర్యనారాయణ అన్నారు. రానున్న గణేశ్ ఉత్సవాల సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో కాటారం సబ్ డివిజన్ లోని ఐదు మండలాల గణేశ్ మండపాల నిర్వాహకులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులతో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో డి.ఎస్.పి దిశానిర్దేశం చేశా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల వద్ద, నిమర్జనం సమయంలో డీజేలకు అనుమతిలేదన్నారు. ప్రతిఒక్కరు ఆన్లైన్లో అనుమతి తీసుకోవాలన్నారు. గణేశ్ మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. గణేశ్ ఉత్సవాల్లో నిబంధనలు ఉల్లం ఘిస్తే చర్యలు తప్పవన్నారు. మండపాల పూర్తి బాధ్యత నిర్వా హకులదేనని, ప్రతి





మండపం వద్ద సీసీ కెమెరాల నిఘా ఉండా లన్నారు. దీంతో ఏ చిన్న సంఘటన జరిగినా గుర్తించే వీలుం టుందన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారితో పాటుగా మండపాల నిర్వా హకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతి మండపం వద్ద విధిగా బుక్ పాయింట్ ఏర్పాటుచేస్తామన్నారు. గణేశ్ మం డపాలను తరచుగా పోలీసులు తనిఖీలు చేస్తారన్నారు. మండ పాలను ఇనుప వస్తువులతో ఏర్పాటు చేయకూడదని, విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. ప్రజలకు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సిఐ నాగార్జున రావు, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్ రావు, కాటారం ఎస్ఐలు శ్రీనివాస్, రాజశేఖర్, మహా ముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్, మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జనహిత పాదయాత్ర లో పాల్గొన్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల

వర్ధన్నపేట, ఆగస్ట్ 25, మేజర్ న్యూస్: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనహిత పాదయాత్ర లో భాగంగా వర్ధన్నపేట మండలం ఇల్లంద మార్కెట్ యార్డ్ నుండి వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ వరకు ఎఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ , పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్ర , కార్నర్ మీటింగ్ లో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇంచార్జిలు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , జూలూరు ధనలక్ష్మి , దుద్దిల శ్రీను బాబు, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ , ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి , జిల్లా నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు మృతి



చిట్యాల, ఆగస్టు 25 మేజర్ న్యూస్: మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ర్భుు భావణ ఋషి (90) సంవత్సరాలు తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్లతో పోరాటం చేశాడు. అతనికి భారత ప్రభుత్వం గుర్తించి స్వాతంత్ర సమరయోధుడు పెన్షన్ మంజూరు చేసింది. కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మేరుగు బావన ఋషి ఆరోగ్యం క్షీణించి సోమవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు భార్యలు, ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. స్వాతంత్ర సమరయోధుడు భావణ ఋషి మృతి విషయం తెలవగానే సోమవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ మాజీ జెడ్పి టిసి గొర్రెసాగర్ లు సందర్శించి ఆయన మృత దేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తౌటం నవీన్, ఏరుకొండ రాజేందర్, దామెర రాజు పేరుమాండ్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల కమిషన్ విడుదల చెయ్యాలి

### రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు బూడిద సురేష్



మల్హర్, ఆగష్టు 25 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు బూడిద సురేష్ ఆధ్వర్యంలో సోమవారం రేషన్ డీలర్లకు కు సంబంధించిన కమిషన్ ఐదు నెలల నుంచి ప్రభుత్వం పెండింగ్ లో పెట్టి చెల్లించక పోవటం తో తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం వెంటనే రేషన్ డీలర్ల ఐదు నెలల కమిషన్ ను వెంటనే చెల్లించాలని కోరారు. డీలర్ల కమిషన్ రాకపోవడం తో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని రేషన్ డీలర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి జంబోజు రమణయ్య,రేషన్ డీలర్లు,రేపాలా ధనుంజయులు,నరసయ్య,వేణు, పురుషోత్తం,శంకర్,జైపాల్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో

# కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**మండలంలో పేరుకుపోయిన మౌలిక వసతులు**

**మండల కేంద్రంలోని పల్లె దవాఖానకు నిధులు కేటాయించాలి**

**భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి**



టేకుమట్ల ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య : ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచినటువంటి హామీలను, అమలు చేయడం, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి నియోజకవర్గం ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం టేకుమట్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యలపై మండల కేంద్రంలో ర్యాలీగా వెళ్లి స్థానిక తహసిల్దార్ కె విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. అనంతరం భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికార దాహంతో ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని, 420 హామీల పేరుతో ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారం లోకి వచ్చాడని, అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్



చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో రైతులకు యూరియా కొరత కనబడుతుందని యూరియా కొరత లేకుంటా చూడాలని, మిగిలిపోయిన రైతులందరికీ రుణమాఫీ క్షణమే చేయాలని, మండలంలోని ప్రతి గ్రామంలో సైడ్ డ్రైనేజ్ ( మురుగునీటి కాలువలు) నిర్మించాలని, కలికోటపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అంతర్గత సిసి రోడ్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని, అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని, గర్మిళ్లపల్లి, టేకుమట్ల ఉన్నత పాఠశాలల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు లేక విద్యార్థులు ప్రధాన రహదారిపై మూత్ర విసర్జనకు వస్తున్నారని, రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై విద్యార్థులకు రోడ్డు ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తక్షణమే ఆయా పాఠశాలల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని, గతంలో టేకుమట్ల మండల కేంద్రం నుండి వయా అంకుశాపూర్, సోమనపల్లి, నవాబుపేట,మొగుళ్లపల్లి మీదుగా పరకాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేదని ప్రస్తుతం అట్టి బస్సు రావడం లేదని తక్షణమే పునరుద్ధరించాలని, టేకుమట్ల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని, మండల కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పల్లె దవాఖానకు నిధుల లేమితో నిర్మాణం పూర్తికాక మిగిలిపోయిందని అట్టి భవన నిర్మాణానికి అదే డబ్బు నిధులు కేటాయించాలని, మండలం నుంచి విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని అక్రమ ఇసుక రవాణాను నియంత్రించాలని బిజెపి భూపాలపల్లి నియోజకవర్గం చందుపట్ల కీర్తి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నిసీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, లింగంపల్లి ప్రసాద్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవి కిరణ్, పెండ్యాల రాజు, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి దుగ్యాల రామచంద్రరావు, మాజీ మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్, మండల ప్రధాన కార్యదర్శులు బండారి సమ్మయ్య, గాజుల అజయ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నాంసాని రమేష్, మహిళా మోర్చా నాయకురాలు సునీత రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బట్టల మొగిలి, శ్రీపతి రవి, చాట కోళ్ల తిరుపతి, గుండెబోయిన తిరుపతి, కల్లాల సాయిలు, దేశిని రాజమల్లు, వర్మని వెంకటేశ్వర్లు, మూడెత్తుల కొమరయ్య, పంజాల కుమార్, ఆయా గ్రామాల బూతు అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ కు సన్మానం



రేగొండ,ఆగస్టు 25, మేజర్ న్యూస్ (సూర్య): మండల ఫోటోగ్రాఫర్స్ సంఘం కోశాధికారిగా ఉన్న బండి కమలాకర్ గౌడ్ ను ఫోటో గ్రాఫర్స్ రాష్ట్ర అధ్యక్షులు హు స్సేన్, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ కోశాధికారి భీమిడి మాధవరెడ్డి సన్మానం చేశారు. సోమవారం గణపురం మండలం చెల్పూర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరగగా ఈ క్రమంలోనే రేగొండ మండల ఫోటో గ్రాఫర్స్ కోశాధికారిగా పని చేస్తున్న బండి కమలాకర్ గౌడ్ కమిటీ కృషికి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ శాలువాతో సన్మానించి పురస్కారం అంద జేసింది. ఈ కార్యక్రమంలో రేగొండ మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు జంబుల రఘుపతి, జిల్లా కోశాధికారి ఎల్దండి రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జోరు సుదర్శన్, మోరె మొగిలి, ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షులు సింగరి సతీష్, కుటుంబ భరోసా అధ్యక్షులు మల్లెబోయిన స్వామి, మండల ఫోటోగ్రాఫర్స్ చుక్క ప్రశాంత్, పల్లెబోయిన వెంకటేష్, సామల సురేందర్, మైస బదుషా, నాగరాజు పాల్గొన్నారు.



## బుగులు వెంకటేశున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే పీఏ రాకేష్

స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్)ఆగస్టు25,మేజర్ న్యూస్(సూర్య):మాజీ ఉపముఖ్య మంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యక్తిగత సహాయకులు రాకేష్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రం లోని శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలోని స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.అర్చకుల మంత్రోచ్ఛరణలతోఆలయ ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు రాకేష్ కుటుంబ సభ్యులతోస్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న,ప్రధాన అర్చకులు బ్రాహ్మణ పల్లి రవీందర్ శర్మ,అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు,కృష్ణమాచార్యులు,సాయి కుమార చార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకుందాం

## - మట్టి గణపతిని పూజిద్దాం



**కేసముద్రం,ఆగస్టు 25:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ లో బస్టాండ్ సెంటర్ పర్యావరణాన్ని కాపాడుకుందాం మట్టి గణపతిని పూజిద్దాం అనే సంకల్పంతో శ్రీ మట్టి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సభ్యుడు ఉట్కూరి రాజు 1990 సంవత్సరంలో మట్టి గణపతిని తాను స్వయంగా తయారు చేయడం మొదలు పెట్టాడు. 2025 సంవత్సరం నాటికి 35 సంవత్సరాలు కావస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి గణపతిని తయారు చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందని, ప్రతి ఏడాది ఉత్సవ కమిటీలో పాల్గొన్నవారు మట్టి గణపతి ఆశీస్సులతో దాదాపు సగం మందికి పైన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో ఉట్కూరి రాజు,ఉట్కూరి రవి శంకర్, ఉట్కూరు యాదగిరి, కీర్తి సుధాకర్, సుంకరబోయిన నవీన్, సుంకర బోయిన ప్రవీణ్, కదిర శ్రీధర్, కత్తెరసాల వెంకన్న, పబ్బతి దామోదర్,ఉట్కూరి స్నేహన్స్ తదితరులు ఉన్నారు.

# పించన్ చెల్లింపులో నూతన పద్ధతి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## - పింఛన్ దారుల ముఖ గుర్తింపు పరికరాల పంపిణీ



**భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 25 మేజర్ న్యూస్:** పింఛన్ పంపిణీకి నూతన పద్ధతికి శ్రీకారం చుట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.జిల్లాలోని పింఛన్ గ్రహీతలు ఇకపై బయోమెట్రిక్ ఆధారిత ఇబ్బందులు లేకుండా, తాము ఎక్కడ ఉన్నా సులభంగా ముఖ గుర్తింపు ద్వారా పించను పొందే అవకాశం కల్పించినట్లు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో డి ఆర్ డి ఎ ఆధ్వర్యంలో పోస్టు మాస్టరులకు పింఛను ఇవ్వడానికి అవసరమైన 89 ముఖ గుర్తింపు పరికరాలను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులు, దివ్యాంగులు తదితర పింఛనుదారులకు ఇది ఎంతో ఉపయుక్తమని ఆయన అన్నారు. పించను చెల్లింపులో కొత్త పద్ధతిని ప్రారంభించామన్నారు. పౌరుల సౌకర్యార్థం ముఖ గుర్తింపు ఆధారంగా పించను చెల్లింపుకు ఉపయోగించే ఆధునిక పరికరాలు వినియోగించనున్నట్లు తెలిపారు. సాంకేతికతను వినియోగించడం ద్వారా పింఛను చెల్లింపులలో పారదర్శకత, వేగం పెరుగుతుందన్నారుముఖ గుర్తింపుతో పింఛను అందించగలిగే ఈ పరికరాలు జిల్లాలో ప్రతి పింఛనుదారునకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ బాల కృష్ణ, ఆర్డిఓ రవి పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ పార్టీ నాయకుల ధర్నా..

## - అందరి రైతులకు యూరియా అందించాలి
## - బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 25:** తెలంగాణ వ్యాప్తంగా రైతులు యూరియా దొరకక రోజుల తరబడి క్యూ లైన్లలో పగలు రాత్రులుతేడా లేకుండా ఎండలో,వానలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ బయ్యారం మండల అధ్యక్షుడు తాత గణేష్ అన్నారు.సోమవారం మండలంలోని రైతులందరికి యూరియా అందే విధంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకివాలని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు నాయకులు ధర్నా నిర్వహించారు.అనంతరం వ్యవసాయ శాఖ ఏఈఓ నాగరాజుకు పార్టీ నాయకులు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ,బానోతు లక్ష్మణ్ నాయక్,రేపాకుల వెంకన్న,జరుపల శ్రీను,వాంకుడు జగన్, కొండల్ నాయక్,ఇరుప రాజేష్ గుగులోత్ రామకోటి,పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు



**పాలకుర్తి ఆగస్టు 25 మేజర్ న్యూస్ (సూర్య) :** ఓబిసి రిజర్వేషన్ల పితామహుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి, జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్, శ్రీ బిందెశ్వర ప్రసాద్ మండల్ జయంతిని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలోని పాలకుర్తి బస్టాండ్ ఎదురుగా పాలకుర్తి మండల యాదవ సంఘం అధ్యక్షుడు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సంగి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో బిందెశ్వర ప్రసాద్ మండల్ యాదవ్107 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒబిసి రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరి కృష్ణమూర్తి, పాండు కృష్ణ యాదవ్, మాట్లాడుతూ ఓబిసి బీసీల చైతన్య ఆదర్శప్రాయుడు సంఘసంస్కర్త, స్వతంత్ర సమరయోధుడు,బీపీ మండల్ ఓబీసీ బీసీ రిజర్వేషన్ల కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడని అన్నారు. వెనుకబడిన తరగతుల కేంద్ర కమిషన్ చైర్మన్, వివరించిన,ఉత్తర బీహార్ రాష్ట్రంలో నీ సహర్స గ్రామంలో అత్యంత ధనికులైన యాదవ జమీందారు కుటుంబంలో జన్మించినాడు భారతదేశంలోని ప్రజలలో సగభాగం ఓబిసి గా నివేదిక ప్రకారం నివేదించిన, భారత రాజకీయాల్లో ఎక్కువగా ఉన్న బలహీన వర్గాల కోసం పాలనపై తీవ్రమైన చర్చ కొరకు పోరాటం చేసి ఓబీసీల, బీసీల రిజర్వేషన్ల అమలుకు 27% రిజర్వేషన్ల అమలుకు అధ్యం పోసిన మహా గొప్ప నాయకుడు బీపీ మండల్ అని కొనియాడారు. భారతదేశంలో మొట్టమొదటి వ్యక్తి బీపీ మండల్ రిజర్వేషన్లలో స్థానిక సంస్థలలో కులదొరల గడీల పరిపాలనను కూల్చి బడుగుల జీవితాలలో వెలుగులు నింపిన మహానీయుడు బీపీ మండల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్రె వెంకన్న యాదవ్, బైకాని ఐలేష్ యాదవ్, డాక్టర్ రాపోలు సత్యనారాయణ, కమ్మగాని నాగయ్య గౌడ్, మోలుగూరి యాకయ్య గౌడ్, ఎండి సలీం. లింగయ్య యాదవ్, గుమ్మడి రాజుల సాంబయ్య, కత్తుల బిక్షపతి యాదవ్, సలేంద్ర సంపత్ యాదవ్, పన్నీరు వెంకన్న, , బెల్లి యుగంధర్ యాదవ్, చిదురాల రాజశేఖర్ నేత, శ్రీకాంత్, రమాకర్, తదితరులు పాల్గొన్నారు.

# తోటి స్నేహితురాలికి ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులు



**పాలకుర్తి ఆగస్టు 25 మేజర్ న్యూస్ (సూర్య):** వారంతా 1995 నుండి 2005 వరకు అభము, శుభము, శోకము తెలియని పసితనము నుండి పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న స్నేహితులు కాలక్రమేన వివాహాలతో కుటుంబం ఏర్పడి భర్త, పిల్లలతో హాయిగా జీవనాన్ని సాగిస్తామనుకున్న స్నేహితురాలు గాదెపాక రేణుక భర్త వినయ్ కుమార్ 15 రోజుల క్రితం హఠాత్తుగా గుండెపోటుతో మరణించగా పుట్టెడు దుఃఖంతో ఉన్న స్నేహితురాలి కుటుంబాన్ని పరామర్శించి మేమున్నామంటూ 2004- 2005 పాలకుర్తి జెడ్పీ హైస్కూల్ లో చదివిన తోటి విద్యార్థులందరూ సానుభూతిని తెలుపుతూ 20000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందించారు భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాపాక అనిల్,జీడి నరేందర్, చిలివేరు గజేందర్,గాదెపాక కిరణ్, నసీరుద్దీన్, కొన్నె బద్రి,కుమార్,ఆంజనేయులు, సరిత, స్వప్న తో పాటు తదితరులు ఉన్నారు.

## జిల్లా ఆర్గనైజర్ లక్ష్మణ్ కు ఘనంగా సన్మానం



**పాలకుర్తి ఆగస్టు 25 మేజర్ న్యూస్ (సూర్య):** జనగామ జిల్లా కేంద్రంలోని ఓం సాయి గార్డెన్ లో జనగామ జిల్లా ఫోటోగ్రాఫర్స్ & వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా జిల్లా ఆర్గనైజర్ గా బాధ్యతలు స్వీకరించిన పాలకుర్తికి చెందిన రాపోలు లక్ష్మణ్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అనంతరం లక్ష్మన్ ను తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూకే హుస్సేన్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గాదె లింగమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాడే రవీందర్, రాష్ట్ర కోశాధికారి భీమిడి మాధవరెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షులు కాముని రాము, పాలకుర్తి మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు రాపోలు రాంబాబు, కార్యదర్శి గజ్జి రాజు, ఉపాధ్యకులు గుడికందుల నరేష్, కోశాధికారి చిలుముల్ల బాబు, మాజీ జిల్లా నాయకులు పట్టూరి శ్రీనివాస్, ఎండీ పాషా, మాజీ మండల అధ్యక్షుడు జీడి సంజయ్, బొమ్మగాని ప్రదీప్, వర్ధమన్ శ్రీనివాస్,మండల ఫోటోగ్రాఫర్లు పట్టూరి రాకేష్, పన్నీరు సంతోష్, ఎలిగేటి సోమన్న, వసూరి మహేష్, గుగ్గిళ సురేష్ లు ఘనంగా సన్మానించారు.

## జనహిత పాద యాత్రకు తరలిన మండల కాంగ్రెస్ నాయకులు




**శాయంపేట, ఆగస్టు 25, మేజర్ న్యూస్ సూర్య :** నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని ఉద్దేశంతో వరంగల్ జిల్లా వర్ధన్నపేట లో ఏర్పాటు చేసిన రెండవ విడత జనహిత పాద యాత్రకు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ జరహిత పాద యాత్రలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొననున్నారని తెలిపారు . వెళ్లిన వారిలో మారపల్లి రవీందర్, వైనాల కుమారస్వామి, చింతల రవిపాల్, శానం కుమారస్వామి, మారపల్లి వరదరాజు, కట్టయ్య, పల్లెబోయిన శ్రీనివాస్, జగన్, తక్కల్ల సాంబయ్య, కుమారస్వామి,తదితరులు ఉన్నారు.

## దాతృత్వం చాటుకున్న లయన్స్ క్లబ్ సభ్యులు



**పెద్దవంగర, ఆగస్టు 25, (సూర్య న్యూస్):** లయన్స్ క్లబ్ పెద్దవంగర చార్టెడ్ ప్రెసిడెంట్ ఏదునూరి శ్రీనివాస్ కుమార్తె సిరి పుట్టినరోజు సందర్భంగా సోమవారం చిట్యాల గ్రామంలో గోపూజ నిర్వహించి, గోవుకు నెలకు సరిపడా శనిగ చెత్త, తౌడు, బెల్లం పంచి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా గోవులకు నెలకు సరిపడా ఆహారం అందించడం ఎంతో పుణ్యఫలమణి ప్రతి ఒక్కరు గోవులకు సరిపడా ఆహారాన్ని అందించాలని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవలను మరింతగా విస్తృత పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ ఎడవల్లి మధుసూదన్ రెడ్డి, గోపాల్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలు వాడండి పర్యావరణాన్ని కాపాడండి





**కేసముద్రం, ఆగస్టు 25:** రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగిం చాలని జనవిజ్ఞాన వేదిక కేసముద్రం మండల అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్, ప్రధాన కార్యదర్శి బండారు నరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం చిర్ర యాకాంతం గౌడ్, బండారు నరేందర్ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం వినాయక చవితి అనంతరం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నదులు, చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేయడం వలన నీటి కాలుష్యం తీవ్రంగా పెరుగుతోందని అని, ఆ విగ్రహాల్లో వాడే కెమికల్ రంగులు నీటిని కలుషితం చేసి, చేపలు,ఇతర జలచర ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తు న్నాయని, చివరకు ఇది మనిషి ఆరోగ్యానికే హానికరమవుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో మట్టితో తయారు చేసిన విగ్రహాల ప్రాముఖ్యతను వివరించారు. మట్టి విగ్రహాలు నీటిలో కరిగిపోవడం వలన పర్యావరణానికి ఎటువంటి నష్టం కలగదని, మట్టి తిరిగి నేలలో కలిసిపోయి భూసారాన్ని పెంచు తుందని తెలిపారు. గ్రామీణ కళాకారులను ప్రోత్సహించడంలో సైతం ఇది ఉపయోగకరమని, స్థానిక కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మట్టి విగ్రహాల వాడకం సహకరిస్తుందని అన్నారు. ప్రజలందరూ పర్యావరణ హిత దృక్పథంతో ముందుకు వచ్చి మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగిం చాలని, శుభ్రమైన వాతావరణాన్ని భవిష్యత్తు తరాలకు అందించడంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

# ప్రమాద భరితంగా గృహాలకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్

**- వరి కోల్ లో వ్యవసాయబావులకు కరెంటు సరఫరా లో కష్టా లు**

**- పట్టించుకోని పాలకులు అధికారులు**

**- విద్యుత్ సక్రమంగా సరఫరా కాక ఇబ్బందులకు గురవుతున్న రైతులు వినియోగదారులు**

**నడి కూడ ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య:** నడి కూడ మండలంలోని ఆదర్శ గ్రామంలో పిలువబడుతున్న గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి పథంలో ముందున్న వరికోలు గ్రామంలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. గ్రామంలోని కురుమవాడ వాటర్ ట్యాంక్ ఏరియాలో అధికలోడుతో నిరంతరం విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్లు ప్రమాద భరితంగా మారినప్పటికీ పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు వ్యవసాయ పనిలో నిమగ్నం అవుతున్న రైతులు రైతు కూలీలు సాయంత్రం వేళ ఇంటికి వచ్చే సందర్భంలో ఇంట్లో పని చేసుకోవాలంటే కరెంటు ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఆ రెండు ప్రాంతాల్లో ఉంటుందని ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రమాదాల మూలంగా తరచుగా విద్యుత్ వైర్లు కూడా తెగిపెడుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళలో విద్యుత్ సరఫరా లో ఆటంకాలు ఏర్పడితే మరమ్మతు చేసేందుకు గ్రామంలో విద్యుత్ శాఖకు సంబంధించిన అధికారి ఎవరు అందుబాటులో ఉండకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఫీజు కొట్టేసిన వైర్లు తెగిన గ్రామపంచాయతీ సిబ్బంది వారు అందుబాటు లేకపోతే ప్రజలే ఫీజులు వేసుకునే పరిస్థితి కనిపిస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. వరి కోలు గ్రామంలో విద్యుత్ శాఖకు సంబంధించి జేఎల్ఎం సతీష్ డిప్యూటేషన్ పై గతంలో పని చేసే వారిని అతనిని మండలంలోని మరో గ్రామానికి ట్రాన్స్ఫర్ చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు వర్షాకాలం వర్షాలు పడుతున్న సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో 650 వరకు విద్యుత్ కనెక్షన్లు ఉన్నట్లు సమాచారం. వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల దగ్గర ఫీజు పోయిన ఇతర రిపేర్ల మూలంగా విద్యుత్ సరఫరా కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మేజర్ గ్రామపంచాయతీ అయినా వరి కోల్ గ్రామంలో జేఎల్ఎం లేకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు..

**విద్యుత్ శాఖ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు**

**మాజీ వార్డ్ మెంబర్ ఆరే ఐలయ్య**

వరికోలు గ్రామంలోని గొల్ల కురుమ వాడలో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ అధిక లోడుతో నిరంతరం ట్రాన్స్ఫార్మర్లో ఫీజులు పోవడం వైర్లు తెగడం జరుగుతుందని సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయ భావన వద్ద నుండి పనులు చేసుకుని వచ్చి సాయంత్రం ఇంటికి వచ్చిన సందర్భంలో కరెంటు ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు






# మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి




## - పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి
## - కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి

**హసన్పర్తి, ఆగస్టు 25, మేజర్ న్యూస్ (సూర్య):** హసన్పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో సోమవారం మట్టి వినాయక విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమము పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాజీపేట ఏసిపి పింగళి ప్రశాంత్ రెడ్డి గౌరవ ముఖ్య అతిథులుగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, ఇన్స్పెక్టర్ చేరాలు హాజరైనారు. ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. మనం జరుపుకునే పండుగలు అతి పెద్ద పండుగ వినాయక చవితి పండుగని ఈ సందర్భంగా గణేష్ విగ్రహాలను నవరాత్రులు పూజించి చెరువులో నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు. అయితే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో కెమికల్స్ వాడిన రంగులు రసాయనాలతో కూడిన విగ్రహములను పూజించి చెరువులో నిమజ్జనం చేయడం ద్వారా నీరు కలుషితం అవుతుందని, చెరువులో ఉండే ప్రాణులకు హాని జరగడమే కాకుండా మనకు, పశువులకు పక్షులకు, క్రిమి కీటకాదులకు కూడా ప్రమాదం ఏర్పడుతుందన్నారు. తనుకా మట్టి గణపతి విగ్రహాలను పూజించి చెరువులో నిమజ్జనం చేయాలన్నారు. తద్వారా మన మదర్ ఎర్త్ ను కాపాడుకోవాలని మన పూర్వీకులు పరిశుభ్రమైన వాతావరణము భూమిని మనకు అందించినారని మనం కూడా మన ముందు తరాలకు మంచి వాతావరణంతో కూడిన భూమిని అందించాలని అందుకు పర్యావరణహితంతో కూడిన మట్టి విగ్రహాలను పూజించాలని మీరు మీ చుట్టుపక్కల వారికి బంధుమిత్రులకు స్నేహితులకు తెలుపాలన్నారు. గత 23 సంవత్సరముల నుండి సుజాత విద్యా నికేతన్ పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము 1500 మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులచే తయారు చేయించి ఉచితంగా తల్లిదండ్రులకు గ్రామంలో, చుట్టుపక్కల గ్రామంలో పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అని, ఇప్పటివరకు సుమారు 30 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాంకరణను అభినందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా మనందరం కూడా నీరు గాలి భూమిని కలుషితం చేసేటువంటి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని విద్యార్థులకు సూచించారు. వారం రోజుల నుండి పాఠశాల విద్యార్థులు కష్టపడి మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయడం అభినందనీయమని భవిష్యత్తులో కూడా గణేశుని యొక్క ఆశీస్సులతో విద్యావంతులై ఉన్నత స్థాయికి ఎదగాలని, సంస్కారవంతమైన జీవితం గడపాలని కోరారు. అనంతరం 66 డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ గారు మాట్లాడుతూ.. గత 23 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం 1500 మట్టి విగ్రహాలను విద్యార్థులచే తయారు చేయించి ఉచితంగా పంపిణీ చేయడం చాలా సంతోషమైన విషయమన్నారు. ఈ పాఠశాల చేస్తున్నటువంటి పర్యావరణహిత కార్యక్రమాలను అనేక విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం కూడా అనుకరించి ఈ మట్టి విగ్రహాలను వినాయక చవితి పండుగ సందర్భంగా అందించడం జరుగుతుందని అందుకు మార్గదర్శకత్వం వహించినటువంటి పాఠశాల ప్రిన్సిపాల్ కృషిని అభినందిస్తూ.. ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గొన్నందుకు ధన్యవాదములు తెలిపారు. హసన్పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు గారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు పాఠశాల యాజమాన్యం చేస్తున్న ఈ మట్టి వినాయక విగ్రహాల పంపిణీ స్ఫూర్తిదాయకమైనటువంటి విషయమని భవిష్యత్తులో వినాయక చవితి పండుగను మట్టి వినాయక విగ్రహాలతోనే జరుపుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణ గారు మాట్లాడుతూ.. గత 30 సంవత్సరముల నుండి పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో అత్యంత ముఖ్యమైనటువంటి కార్యక్రమము ఈ మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి ఉచితంగా పంపిణీ చేయడం అని గత 23 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం 1700 విగ్రహాలను తయారు చేయించి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు గాను జాతీయస్థాయిలో ఆరు పర్యావరణ మిత్ర అవార్డులు సాధించినామన్నారు. ఇకముందు కూడా తల్లిదండ్రుల యొక్క సహకారంతోటి విద్యార్థులకు విద్యతో పాటు జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ సత్తా చాటాలి

**నడికుడ ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య :** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు భారత రాష్ట్ర సమితి సత్తా చాటి అభ్యర్థులను గెలిపించుకోవాలని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి చందు పిలుపునిచ్చారు.నడికూడ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పులిగిల్ల రాయపర్తి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి స్థానికసంస్థల్లో మన పార్టీ సత్తా చాటాలి అని అదే విధంగా సోషల్ మీడియాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెల్లాలని కార్యకర్తలతో చర్చించడం జరిగింది. అదే విధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో మంజూరు చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా, రైతులకి పంట సాగుకు తగినంత యూరియా స్టాక్ అందుబాటులో ఉంచకుండా అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందుల కి గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు దురిశేట్టి చంద్రమౌళి(చందు) కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మేడిపల్లి శోభన్ సమన్వయ కమిటీ సభ్యులు చందా కుమారస్వామి నందికొండ జైపాల్ రెడ్డి మచ్చ రవీందర్ , బీముడి నాగిరెడ్డి మండల యూత్ నాయకులు ముస్కే రాము సురాబు శ్రీకాంత్ గుడికందుల శివ రాయపర్తి గ్రామ కమిటీ అద్యక్షులు పోశాల బిక్షపతి పులిగిల్ల గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి అల్లే మహేందర్ మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యదర్శిలు,యూత్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు..



# జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయుల టి ఎల్ ఎం ప్రదర్శన





**గూడూరు ఆగస్టు 25 మేజర్ న్యూస్( సూర్య):** సోమవారం రోజున మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో మండలస్థాయి బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శన నిర్వహించారు ఈ మేళాలో మండలంలోని వివిధ పాఠశాలల నుండి 30 మంది ఉపాధ్యాయులు 30 బోధన అభ్యసన సామాగ్రి టి ఎల్ ఎం ప్రదర్శనకు తీసుకురాగా తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులకు సంబంధించినటువంటి బోధన అభ్యసన సామాగ్రి ఈ మేళా కు తీసుకురావడం జరిగిందని ఇందులో నుండి అత్యుత్తమ ఎగ్జిబిట్లను 10 జిల్లా స్థాయిలో ఈనెల 26న అనంతరం మోడల్ స్కూల్ లో జరిగే పోటీలకు ఎంపిక కావడం జరిగిందని ఈ కార్యక్రమాన్నిబాలుర ఉన్నత కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సత్యనారాయణ, బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సుజాత ప్రారంభించారని ఈ కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆసక్తిగా తిలకించడం తిలకించారని ఎంఈఓ రవికుమార్ తెలిపారు, ఈ కార్యక్రమంలో మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.

# దర్వాజా పూజకు హాజరైన తరిగొప్పుల మండల కాంగ్రెస్ ముఖ్యనాయకులు





**తరిగొప్పుల ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య :** పేదోడి కలను సహకారం చేయడమే కాంగ్రెస్ పార్టీ యొక్క ముఖ్య ఎజెండా అని తరిగొప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు అన్నారు వగలబోయిన యాదగిరి అన్నారు తరిగొప్పుల మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇంటి దర్వాజా పూజకార్యక్రమంలో భాగంగా వారు హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వము పేదోడి ఇంటి సహకారం చేయలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల కోసం పనిచేసే పార్టీ అని వారు కొని ఆడారు తరిగొప్పుల మండలంలో మంజూరైన ఇళ్ల నిర్మాణం త్వర త్వరగా పూర్తిచేయాలని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పూర్తి చేసి జనగామ జిల్లాలోనే తరిగొప్పుల మండలాన్ని ముందువరుసలో ఉండేలాగా పనుల యొక్క వేగం పెంచాలని వారు సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ కనకయ్య పింగిలి ఇంద్రారెడ్డి సుంకరియాదగిరి యాదవ్ దామెర లూకా కొయ్యడ రాజు ఏదునూరి భూమయ్య పోచయ్య పాల్గొన్నారు.

# ఇంకా ఎన్ని రోజులు నెమ్మదిగా ఎల్లాలి చెప్పండి అధికారుల్లారా...



## సిపిఐ పార్టీ గూడూరు మండల కన్వీనర్ మాలోత్ రవీందర్

**గూడూరు ఆగస్టు 25మేజర్ న్యూస్ (సూర్య ):** ఇంకా ఎన్ని రోజులు ఈ రోడ్డుపై నెమ్మదిగా వెళ్లాలని సిపిఐ పార్టీ గూడూరు మండల కన్వీనర్ మాలోత్ రవీందర్ నాయక్ అన్నారు సోమవారం రోజున సిపిఐ పార్టీ గూడూరు మండల కన్వీనర్ మాలోత్ రవీందర్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఈ రోడ్డుమీద ఆందోళన చేస్తే నెమ్మదిగా వెళ్ళండి అని బోర్డు పెట్టారు ఎన్ని రోజులను ఎల్లాలో అధికారుల్లారా సమాధానం చెప్పాలని గూడూరు నుండి బొద్దుగొండ వస్తుంటే సడన్గా రోడ్డు మొత్తం బాగుంది సడన్గా రాంగానే ఇక్కడ బొందల మయంగా మారి ఎన్నో వెహికల్లు పెద్దపెద్ద వాహనాలు ఇక్కడ బోల్తా పడడం జరిగింది అదే ఒక 15 రోజుల కింద మేము ఆందోళన చేసే ముందు ఇక్కడ ఓ గర్భిణీ మహిళా బైక్ మీద ఇద్దరు భార్యాభర్తలు వస్తుండగా ఆ బొందాలో పడడం వల్ల ఇక్కడే డెలివరీ ఇక్కడ నాట్లేస్తున్న మహిళలు వాళ్లకు సాయం చేసి ఆ మహిళాకు సహాయం చేయడం జరిగిందని ఇలాంటి హెచ్చరిక బోర్డు లేకుండా కనీసం ఓ 200 మీటర్ల దూరంలో ఏదైనా బోర్డు పెట్టకుండా డైరెక్ట్ గుంతలు ఉన్న కాడనే బోడు పెట్టడం వచ్చే వెహికల్ లకు అర్థం కాక సడన్గా వచ్చి పడిపోవడం పెద్దపెద్ద వాహనాలు పొలాలలో పోవడం జరుగుతుందని ఇకనైనా అధికారులు ఈ రోడ్డుపై బోర్డు పెట్టడం కాకుండా దీన్ని సత్వరమే ఈ రోడ్డుని మరమ్మత్తు చేయాలని చెయ్యకపోతే పెద్ద ఆందోళన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు.




# మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి

**- పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి.**
**- పాలకుర్తి మండల విద్యాధికారి నర్సయ్య**




**పాలకుర్తి ఆగస్టు 25 మేజర్ న్యూస్ (సూర్య):** పాలకుర్తి మండల కేంద్రంలోని సుధా హై స్కూల్ లో సోమవారం మట్టి వినాయక విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమము పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాలకుర్తి మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య హాజరైనారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ మనం జరుపుకునే పండుగలు అతి పెద్ద పండుగ వినాయక చవితి పండుగని ఈ సందర్భంగా గణేష్ విగ్రహాలను నవరాత్రులు పూజించి చెరువులో నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు. అయితే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో కెమికల్స్ వాడిన రంగులు రసాయనాలతో కూడిన విగ్రహములను పూజించి చెరువులో నిమజ్జనం చేయడం ద్వారా నీరు కలుషితం అవుతుందని, చెరువులో ఉండే ప్రాణులకు హాని జరగడమే కాకుండా మనకు, పశువులకు పక్షులకు, క్రిమి కీటకాదులకు కూడా ప్రమాదం ఏర్పడుతుందన్నారు. తనుకా మట్టి గణపతి విగ్రహాలను పూజించి చెరువులో నిమజ్జనం చేయాలన్నారు. తద్వారా మన మదర్ ఎర్త్ ను కాపాడుకోవాలని మన పూర్వీకులు పరిశుభ్రమైన వాతావరణము భూమిని మనకు అందించినారని మనం కూడా మన ముందు తరాలకు మంచి వాతావరణంతో కూడిన భూమిని అందించాలని అందుకు పర్యావరణహితంతో కూడిన మట్టి విగ్రహాలను పూజించాలని అన్నారు.వీటిని తయారు చేయడానికి ప్రత్యేకంగా శిక్షణ కలిగిన వారిని రప్పించి సుమారు ఐదు వందల విగ్రహాలని, పది వేలకు పైగా వెచ్చించి పంచుతున్నామని సుధా హై స్కూల్ ప్రిన్సిపాల్ రాపాక విజయ్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్య పనులపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ధర్నా



**కేసముద్రం,ఆగస్టు 25:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య పనులపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ మాట్లాడుతూ.. కేసముద్రం మున్సిపాలిటీ గా ఏర్పడితే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు ఆశ పడితే అవి అడియాసలు అయ్యాయని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని ఆరోపించారు.దోమల వల్ల విష జ్వరాలు ప్రబలి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పలుచోట్ల వీధిలైట్లు లేకపోవడంతో రాత్రి సమయాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,నల్లాలు సక్రమంగా రాకపోవడంతో త్రాగునీటికి తండ్లాడుతున్నారని అన్నారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు స్పందించి దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలని, వాటర్ ట్యాంక్ ను శుభ్రపరచాలని, పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయి చరణ్, ఎస్ కే ఇమామ్, వడ్డెబోయిన లక్ష్మీ నరసయ్య, భూక్య శ్రీను, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీకి సురవరం సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు

**- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**



**మరిపెడ,ఆగస్టు 25,మేజర్ న్యూస్(సూర్య):** సిపిఐ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యుడు సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు అని సుధాకర్ రెడ్డి మృతికి సిపిఐ మరిపెడ మండలం సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్ అధ్యక్షత సిపిఐ మరిపెడ మండల సమితి తరపున సుధాకర్ రెడ్డి మృతికి శ్రద్ధాంజలి ఘటించారు.సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండి ఏఐఎస్ఎఫ్ ఏ వై ఎస్ ఎఫ్ నుండి అంచలంచెలుగా జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగి పేదల పక్షాన నిరంతరం ప్రజా ఉద్యమాలపై గల మెచ్చిన నేత మృతి ఈ లోకానికి వామపక్ష కమ్యూనిస్టు పార్టీలకు సిపిఐ పార్టీకి తీరనిలోటని సురావరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ఆయన యొక్క లక్ష్యాలను సిపిఐ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ టి యు ఏఐటీయూసీ నాయకులు నారాయణ అంజి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్ కాంగ్రెస్ నాయకులు బోర గంగయ్య సురావరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాపం ప్రకటించారు

## ముల్కనూర్ ఎస్ఐ కి సన్మానం




**భీమదేవరపల్లి, ఆగస్టు 25(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎం.రాజు ను ఎన్ ఎస్ యు ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజును శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నాయకులు తాళ్ల అరవింద్ ఉన్నారు.

# టీఎల్ఎం మేళా విద్యాభివృద్ధికి దోహదపడుతుంది

## - మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి

**కేసముద్రం,ఆగస్టు 25:** టీఎల్ఎం మేళా విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం, కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి పర్యవేక్షణలో సోమవారం కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్లో కేసముద్రం మండల స్థాయి టీఎల్ఎం మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన అభ్యసన సామాగ్రి ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు అర్థవంతంగా బోధన జరుగుతుందని అన్నారు. టీఎల్ఎం ను ఉపయోగించి విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో విషయాన్ని అర్థవంతమయ్యే విధంగా బోధించాలని ఎంఈఓ కాలేరు యాదగిరి ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని 30 ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలకు సంబంధించిన గైడ్ టీచర్లు పాల్గొని తెలుగు, ఆంగ్లం,గణితం,పరిసరాల విజ్ఞానం కు సంబంధించి న వివిధ రకాలైన కృత్యాలు ప్రదర్శించి అవి బోధనాభ్యసనమునకు ఏ విధంగా ఉపయోగ పడతాయో వివరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్, కల్వల జడ్పీ హైస్కూల్, కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్, ఉప్పరపల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు బందెల రాజు, బండారు నరేందర్, వి.రాజశేఖర్,కే. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణయితలుగా ఉపాధ్యాయులు ఏ.అశోక్, గనె యాదగిరి వ్యవహరించారు.టీ ఎల్ ఎం మేళా కార్యక్రమాన్ని వట్నాల సత్యనారాయణ గ్రంథస్తం చేయగా కార్యక్రమంలో మండలంలోని అన్ని స్కూల్ కాంప్లెక్స్ ల సీఆర్పీ లు పాల్గొన్నారు.



# ప్రజా జనహిత పాదయాత్రకు భారీగా తరలి వెళ్లిన 62వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు




**కాజీపేట ఆగస్ట్ 25 మేజర్ న్యూస్ (సూర్య):** ప్రజల్లోకి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో చేపట్టిన ప్రజాజనహిత పాదయాత్ర లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు రాయని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్లోని నాయకులు కార్యకర్తలు కలిసి జక్కుల రవీందర్ యాదవ్ ఏర్పాటు చేసిన బస్సులో బయలుదేరడం జరిగింది. కాజీపేట చౌరస్తా నుండి ప్రజా జనహిత పాదయాత్రకు బయలుదేరిన బస్సును 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రజా జనహిత పాదయాత్ర కు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ ప్రజా జనహిత పాదయాత్రలో పాల్గొంటున్న సందర్భంగా కాజీపేట నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను పెద్ద ఎత్తున తరలి ఈ ప్రజా జనహిత పాదయాత్రలో పాల్గొంటున్నందుకు సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి, బొద్దు రామకృష్ణ, ఓజ్జా కరుణాకర్, ఆరూరి సాంబయ్య, దొంగల కుమార్, 47వ డివిజన్ అధ్యక్షులు అజ్గర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు నీలక్క, లలిత, ఇప్ప శ్రీకాంత్, మంతుర్తి బొంద్యాలు, క్రాంతి భరత్, రాకేష్, సంతోష్, బబ్లు, మధు, కుమార్, రాంకీ, రవి ముఖ్య నాయకులు కూడా పాదయాత్రలో పాల్గొనడం జరిగింది.




# నూతన వారాహి రెస్టారెంట్ ప్రారంభించిన,రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట ఆగస్టు 25 మేజర్ (న్యూస్):** సూర్య బీజేపీ ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్ ఖానాపురంలో ఏర్పాటు చేసిన నూతన వారాహి రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ,చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఝల్లీ మధు,మండల మాజీ అధ్యక్షులు అబోత్ రాజు,సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి,యాకసాయన్న,ప్రధాన కార్యదర్శి కళకోటి సహదేవ్,అచ్చ దయాకర్,తాళ్లపెల్లి రాము,మురహరి విజయ్,కిసరి సాంబరాజు,పల్లకొండ శ్రీను,జూలూరి మనీష్,బానోత్ రమేష్,మహ్మద్ ఖలీల్,గట్ల సాయి,బానోత్ నరేష్ , హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కళాశాలలో ఎన్సిసి అభ్యర్థులు ఎంపిక



**నర్సంపేట ఆగస్టు 25మేజర్ (న్యూస్ )సూర్య :** నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను 20 మంది విద్యార్థులను ఎన్సిసి క్యాడెట్లుగా ఎంపిక చేశారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలిపిన వివరాల ప్రకారం, 20 ఖాళీలకు 80 మంది విద్యార్థులు పోటీపడ్డారు. ఆర్మీ అధికారులు శేష్ నారాయణ్, దిలీప్ పటేల్ రన్నింగ్, ఎత్తు, బరువు, పుష్యప్, మెడికల్ పరీక్షలు, రాత పరీక్షల ద్వారా విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలలో ఎన్సిసి సర్టిఫికెట్ ఉపయోగపడుతుందని అభినందించారు.

# డీజే ఆపరేటర్లతో పాలకుర్తి పోలీస్ సమావేశం



**పాలకుర్తి ఆగస్టు 25 మేజర్ న్యూస్ (సూర్య):** పాలకుర్తి మండలం లోని సౌండ్ సిస్టమ్, డీజే ఆపరేటర్స్ లతో పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో రాబోవు గణపతి నవరాత్రి ఉత్సవాలలో సౌండ్ సిస్టం, డీజే ఆపరేటర్స్ ఎట్టి పరిస్థితిలో కూడా డీజే పెట్టకూడదని, అధిక డెసిబిల్స్ తో, సౌండ్స్ పెట్టడం వల్ల మనుషుల ప్రాణాలు పోతున్నాయని, యువత త్రాగిన మత్తులో, ఎవరి మాట వినక, గొడవలు జరుగుతున్నాయని, ఒకవేళ పెట్టిన యెడల కేసులు నమోదు చేయడం జరుగుతుందని, సౌండ్ సిస్టం మరియు డీజే ఆపరేటర్స్ ను పాలకుర్తి ఎస్ ఐ దూలం పవన్ కుమార్ హెచ్చరించారు.

# జనగామ పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలు

## - మున్సిపల్ కమిషనర్ కు మెమొరాండం ఇచ్చిన బిజెపి



**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఆగస్టు 25 ):-** జనగామ పట్టణ బీజేపీ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు మెమోరండం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య పాల్గొని మాట్లాడుతూ జనగామ పట్టణంలో త్రాగునీరు కోసం పైపులైను వేసినప్పటికీ నీరు మురికిగా రావడం వల్ల ఉపయోగం లేకుండా పోతుంది. ఇప్పటివరకు వాటర్ ప్లాంట్ మీద ఆధారపడడం ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంది గుంతలమయమైనా రోడ్లు, మురికి కాలువలు, దోమల సమస్య చెత్త సేకరణలో ఆలస్యం, చాలా వీధిలో లైట్లు పనిచేయకపోవడం రాత్రి పూట ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నవి. అదేవిధంగా కోతుల బెడద వీధి కుక్కల బెడద విపరీతంగా ఉన్నది చిన్నపిల్లలు బయట ఆడుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. మొబైల్ కేబుల్ ఇష్టానుసారంగా గుంతలు తీయడం వలన పాదాచార్లకు టు వీలర్స్ బైక్ లకు ఇబ్బందిగా ఉంది. జనగామ మున్సిపల్ పరిధిలో చాలా ప్రాంతాలలో అనేక సమస్యలు ఉన్నందున తక్షణమే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా బిజెపి పార్టీ తరఫున డిమాండ్ చేసారు. బీజేపీ నాయకులు సిటీ జనరల్ సెక్రెటరీ పెద్దోజు జగదీష్, తోకల హరీష్ పట్టణ ఉప అధ్యక్షులు బింగి రమేష్ ఓబీసీ జిల్లా నాయకులు కాసుల శ్రీనివాస్ ఏనుగుర్ల భాస్కర్, బీజేవైఎం నాయకులు రాఫతర్ సింగ్, రాజు మొదలగువారు పాల్గొన్నారు.

# డాక్టర్ తాటికొండ వెంకటరాజయ్య మృతి



## - సాహిత్య సామాజిక రాజకీయరంగాలకు తీరని లోటు

**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఆగస్ట్ 25):-** జనగామ జిల్లాకు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకటరాజయ్య అకస్మిక మరణం సాహిత్య, సామాజిక, రాజకీయరంగాలకు తీరని లోటని జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక పేర్కొంది. సోమవారం జనగామలో ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకటరాజయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వెంకట రాజయ్య జనగామ నియోజకవర్గం తరిగొప్పుల మండలం అంకుషాపురం గ్రామానికి చెందిన వారు, వీరు ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ఇంగ్లీష్ ప్రొఫెసర్ పని చేశారు. అంతర్జాతీయ యోగా గురువు, సాధకులు, తెలంగాణ రాందేవ్ బాబాగా పిలుస్తారు. మంచి ఉపన్యాసకులు, సుమారు 50 పుస్తకాలు రాసిన గొప్ప రచయిత. తెలంగాణలో అనేక వేదికల పైన ప్రసంగాలు చేసి ఆకట్టుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి. వరంగల్, ఖమ్మం, నల్గొండ స్కూటో టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేశారు. మాతా అరవింద ప్రియ శిష్యులు, ఉద్యోగ విరమణ అనంతరం న్యాయవాద పట్టా పొంది హైకోర్టు న్యాయవాదిగా కొనసాగుతున్నారు. సాహిత్య, రాజకీయ, సామాజిక రంగాల్లో విశ్లేషకులుగా చక్కని వాగ్దాటి వెంకట రాజయ్య స్వంతం. బిసిలకు రాజ్యాధికారం సాధించాలనే బలమైన సంకల్పంతో కలిగిన ఉన్న వ్యక్తుల్లో ఒకరు. వీరి సంపాదకత్వంలో జిల్లా కవుల సాహిత్యంతో “జనగాం తపన” అనే కవితా సంకలనం ముద్రించారు. త్వరలో ఆవిష్కరణ చేయాల్సి ఉండగా ఇంతలోనే ఈ దారుణం చోటుచేసుకుంది. వీరి మృతికి సంతాపం ప్రకటించి నివాళులు అర్పించినవారిలో కవులు, కళాకారులు, కళా,సాహితి సంస్థల ప్రతినిధులు జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, లగిశెట్టి ప్రభాకర్,రెడ్డి రత్నాకర్ రెడ్డి, గంగరాజు శ్రీనివాస్ రావు, పొట్లబత్తిని భాస్కర్, చిలుమోజు సాయికిరణ్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్,డాక్టర్ వేముల సదానందం,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్,రాపోలు సత్యనారాయణ, మాన్యపు భుజేందర్, అంకాల సోమయ్య, మామిండ్ల రమేష్ రాజా,మసురం రాజేంద్ర ప్రసాద్, గుండె కనకయ్య, కె.జగదీశ్వరి,కొట్టె శ్రీలత, త్రిపురారి పద్మ, బుదారపు లావణ్య, దిగోజు శ్రీలక్ష్మీ ఉన్నారు.

# రైతులకు సరిపడ యూరియా అందించాలి

## - బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ

**గార్ల అగష్టు 25 మేజర్ న్యూస్ (సూర్య):** రైతులకు యూరియా సరిపడ అందించాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఒక్కరికి మూడు నుండి నాలుగు బస్తాలు యూరియా అందించాలని యూరియా పంపిణి ప్రక్రియ పారాదర్శకంగా జరగాలని యూరియా బ్లాక్ మార్కెట్ పై కఠిన చర్యలు తీసుకోవాలని యూరియా కొరత కారణంగా పంట నష్ట పోయిన రైతులకు పరిహారం చెల్లించాలని మండల వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శీలంశెట్టి రమేష్ ప్రధాన కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ మండల నాయకులు పాల్గొనడం జరిగింది.



# ఆగస్టు 28నుండి సెప్టెంబర్ 06 వరకు గొర్రెలకు మేకలకు ఉచిత వ్యాధి నిరోధక టీకాలు

## - మండల పశు వైద్యాధికారి డా.ఎ. ధర్మానాయక్

**ఆత్మకూరు, ఆగస్టు 25, మేజర్ న్యూస్ (సూర్య):** పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు పారుడు వ్యాధి సోకకుండా నివారించడానికి వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమం 2025 ఆగస్టు 28 నుండి మొదలై సెప్టెంబర్ నెల 06 వరకు మల్కాపేట, కొత్తగట్టు, ఆత్మకూరు ,పెద్దాపురం ,అగ్రంపాడు, అక్కంపేట ,నాగయ్య పల్లి ,లింగమడుగు పల్లి ,చౌళ్ళపెల్లి ,నీరుకుళ్ళ, కామారం, పెంచికలపేట ,హౌస్ బుజుర్గు, కటాక్షపూర్ తదితర గ్రామాలలో ఈ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేస్తామని మండల పశు వైద్యాధికారి డాక్టర్ ధర్మనాయక్ తెలిపారు. మండలంలోని గొర్రెల మేకల పెంపకం దారులు పారుడు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# గణేష్ ఉత్సవాలలో డీజేలకు అనుమతి లేదు: ఎస్సై సృజన్ కుమార్



**దేవరుప్పుల ఆగస్టు 25 మేజర్ న్యూస్ (సూర్య):** వినాయకుల ప్రతిష్టాపనకు, మండపాల వద్ద, నిమజ్జన కార్యక్రమానికి డీజేలకు పర్మిషన్ లేదని దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఉన్న డీజే షాపు యజమానులు, ఆపరేటర్లకు తగు సూచనలు చేస్తూ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశానుసారం గణేష్ ఉత్సవాలకు డీజే లకు ఎలాంటి పర్మిషన్ లేదని సూచించారు. చాలా మంది వృద్ధులు వయస్సు పైబడిన వారు డీజే శబ్దాలతో గుండెనొప్పి వచ్చే అవకాశం ఉన్నందున శబ్ద కాలుష్యం పెరిగే అవకాశం ఉన్నందున డీజేలు ఉపయోగించవద్దన్నారు. దాని స్థానంలో సాధారణ శబ్దం వచ్చే రెండు బాక్సులను ఉపయోగించాలని సూచించారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించి డీజే ల యజమానులు సహకరించాలని తెలిపారు. ఎవరైనా డీజేలు పెడితే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ షాపుల్లో డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు



**భీమదేవరపల్లి, ఆగస్టు 25(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మెడికల్ షాపుల్లో డ్రగ్ ఇన్స్పెక్టర్ కిరణ్ ఆకస్మిక తనిఖీలు చేశారు. సోమవారం డ్రగ్ ఇన్స్పెక్టర్ పలు మందుల షాపుల్లో తనిఖీ చేసి, మందులు, వాటి వివరాలను పరిశీలించారు. నిషేధిత అబార్టి ఫేషియంట్ టాబ్లెట్లను అమ్ముతున్న పలు మెడికల్ షాపుల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు డ్రగ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించినట్లు గుర్తించారు. మందుల షాపుల్లోని బిల్లులు, స్టాక్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన మందులను విక్రయించాలని, నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మెడికల్ షాప్ లపై ఎటువంటి ఫిర్యాదులు అందిన విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

# స్థానిక సమస్యలపై ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

**దేవరుప్పుల ఆగస్టు 25 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల బీజేపీ అధ్యక్షుడు బస్వ భాస్కర్ ఆధ్వర్యంలో మండల స్థానిక సమస్యలపై బిజెపి శ్రేణులు ర్యాలీ నిర్వహించగా ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు చింత సృజన్ కుమార్ పాల్గొని స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని తహసీల్దార్ ఆడెపు ఆండాలుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదవారికి ప్రతి గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటుచేసి లబ్ధి దారులను ఎంపిక చేసి ఇల్లు మంజూరు చేయాలనీ,గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు లబ్ధి దారుల ఎంపిక చేసి పంపిణీ చేయాలని, ప్రభుత్వం పాఠశాలలో మౌలిక సదుపాయలు ఏర్పాటు చేయాలనీ,గ్రామాలలో తాగు నీటి సమస్య, సీసీ రోడ్ల నిర్మాణం, సింగిల్ ఫేజ్ కరెంట్ సరఫరా అలాగే ప్రతి గ్రామానికి ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపడే విధంగా చూడాలని, అక్రమ ఇసుక




రవాణా ఆపాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దుబ్బ రాజశేఖర్ గౌడ్ జనగామ జిల్లా కౌన్సిల్ సభ్యుడు, రాజోజు నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య, నాయకులు భాస్కర్, పెదగోని రాజు, సంగీ రాజు,బితిరుపతి నాయక్, సత్తిరెడ్డి, అన్వేష్, శ్రీను నాయక్, శంకర్ నాయక్, ఉప్పల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ కి మహేష్ కుమార్ గౌడ్ క్షమాపణలు చెప్పాలి

## - మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నం



**భీమదేవరపల్లి, ఆగస్టు 25(మేజర్ న్యూస్ సూర్య):** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పై పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో సోమవారం బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ ను దహనం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ పై అవమానకర వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ప్రజాహిత యాత్ర పేరుతో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. బండి సంజయ్ కి వెంటనే మహేష్ కుమార్ గౌడ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో బిజెపి కార్యకర్తలు పాల్గొని మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని బిజెపి నాయకులు, కార్యకర్తలను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# అన్ని దానాలలో కెల్లా గొప్పదానం రక్తదానం



**వరంగల్,ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య :** శాస్త్ర సాంకేతిక పరంగా మానవుడు ఎంత అభివృద్ధి చెందినప్పటికీ రక్తాన్ని మాత్రం తయారు చేయలేమని రక్తదానం అన్ని దానాలలో కెల్లా గొప్ప దానమని రక్తదానం చేయడము అనగా ప్రాణదానం చేయడమని డాక్టర్ అవినాష్ అన్నారు. సోమవారం బ్రహ్మకుమారిస్ వారు స్థానిక శివనగర్ శాఖలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అవినాష్ మాట్లాడారు. ఎన్నో సేవా కార్యక్రమాలలో కెల్లా రక్తదాన శిబిరం చాలా గొప్ప సేవా కార్యక్రమమని రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు తోట సంపత్ కుమార్ అన్నారు. ఎంతోమంది రక్తదానం చేయుటకు ఉత్సాహంగా ముందుకు వచ్చారు, వారికి సర్టిఫికెట్స్ మరియు పండ్లు, కూల్ డ్రింక్ అందజేశారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారి సవిత అక్కయ్య , శ్రీదేవి , సుధాకర్ , శశిధర్ , కల్పన , వైష్ణవి , చరిత , సరిత , కల్వ నాగరాజు , భూపతి ప్రవీణ్ పాల్గొన్నారు



# మండల స్థాయిలో ముగిసిన టిఎల్ఎం మేళ





**పెద్దవంగర, ఆగస్టు 25,( సూర్య న్యూస్):** ప్రాథమిక దశలో ఉన్న విద్యార్థులకు సులభ పద్ధతిలో విద్యాబోధన చేయడం వలన విద్యార్థులకు తొందరగా అర్థమవుతుందనే ఉద్దేశంతో మండల కేంద్రంలోని విద్యా వనరుల భవనం నందు నిర్వహించిన టిఎల్ఎం మేళాకు మండలంలో ఉన్న 11 ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని వారి యొక్క ఎక్స్పరిమెంట్ ను చేయడం జరిగిందని మండల స్థాయిలో నిర్వహించిన ఈ టిఎల్ఎం మేళాలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారిని జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని ఎంఈఓ బుధారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిక్కాల సతీష్, ప్రణతి, సత్యనారాయణ, దయాకర్, బాలరాజు, రాజేందర్, ప్రకాష్, వెంకటేశ్వర్లు విద్యాసాగర్, అనూష తదితరులు పాల్గొన్నారు.

# అత్మకూర్ పోలీస్‌స్టేషన్‌లో గణేశ్ మండప నిర్వాహకులతో సమన్వయ సమావేశం

## - సిఐ ఆర్ .సంతోష్




**ఆత్మకూరు ఆగస్టు 25, మేజర్ న్యూస్ (సూర్య):** సోమవారం అత్మకూరు పోలీస్‌స్టేషన్ పరిధి లోని గ్రామాలలోని గణేశ్ మండప నిర్వాహకులతోనూ మరియు ప్రాంతీయ పెద్దలతో ను సమావేశం ఏర్పాటుచేసి సిఐ ఆర్ సంతోష్ మాట్లాడుతూ గణేశ్ నవరాత్రి వేడుకలు ప్రశాంతంగానూ, సమన్వయంతోనూ జరిపుకోవాలని, అవసరమైతే పోలీస్ అధికారుల సలహాలు సూచనలు పాటించాలని తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

# టోల్ ప్లాజా పై ప్రజావాణిలో ఫిర్యాదు: సిపిఐ (ఎం) నాయకులు



**దేవరుప్పుల ఆగస్టు 25 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామ పరిధి జనగామ - సూర్యాపేట జాతీయ ప్రధాన రహదారిలో గల టోల్ ప్లాజా లో గత కొన్నేళ్లుగా కూడుకుపోయిన అనేక సమస్యలను పరిష్కరించాలని సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేసిన సిపిఐ (ఎం) నాయకులు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం) నాయకులు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల క్రితం ప్రయాణికుల సౌకర్యార్థం టోల్ ప్లాజా సింగరాజుపల్లి గ్రామ పరిధిలో నిర్మించడం జరిగిందని ఆర్ అండ్ బి నియమ నిబంధనల ప్రకారం హైమాస్ లైట్లు సైడ్ లైట్లు వే బ్రిడ్జ్ 108 వాహనం నిబంధనల ప్రకారం నిమిత్త మాత్రంగా చూపించారే తప్ప ఏ ఒక్కటి సరిగా పనిచేయడం లేదని నిబంధనలకు విరుద్ధంగా టోల్ ప్లాజా యజమాన్యం నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని, గతంలో ఈ సమస్యలపై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేకపోయిందని ఎన్నోసార్లు టోల్ ప్లాజా దగ్గర ప్రమాదాలు జరిగాయని అయినా సంబంధిత యజమాన్యం పట్టించుకోవడంలేదని టోల్ ప్లాజా సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చామని తమరు సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయగలరని విన్నవించుకుంటూ వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఇట్టి విషయంపై ఆర్ అండ్ బి అధికారులకు ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకురావడం జరిగిందని తమరు వెంటనే స్పందించి చట్టపరంగా చర్యలు తీసుకుంటారని కోరుతున్నామని అన్నారు. లేనియెడల రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తామని అన్నారు. వినతి పత్రం అందించిన వారిలో సిపిఐ (ఎం) మండల కార్యదర్శి ఇంటి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, మండల కమిటీ సభ్యులు గడ్డం యాదగిరి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి పాడెను మోసిన కూతుళ్లు



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 25.** అసలే ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉంది. అనారోగ్యంతో కుటుంబ పెద్ద చనిపోవడంతో కూతుళ్ళు గుండెలు పగిలేలా రోదించారు.వివరాల్లోకి వెళితే బయ్యారం మండలం సింగారం గ్రామానికి చెందిన సాపావత్ హచ్య (85) ఆదివారం సాయంత్రం 8 గంటలకు మృతి చెందారు.మగ సంతానం లేని హచ్య కు ఆరుగురు ఆడపిల్లలు.తండ్రి చనిపోయిన బాధను గుండెల్లోని ఉబికి వస్తున్న కన్నీరును ఆపుకోవడం వారికి సాధ్యం కాలేదు.పుట్టెడు శోకంలోనే.. ఆడపిల్లలే తన తండ్రి పాడెను మోశారు.వారి కూతుళ్లు అయినా బాలి,మాలి,సఖి,లక్ష్మి,పద్మ,అనిత లు తండ్రి పాడెను మోశారు.హచ్చ మనువడు భూక్యా రవి తాత పార్థివదేహానికి దహన సంస్కారాలు నిర్వహించారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు...
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి









**సంగెం, ఆగస్టు 25 (మేజర్ న్యూస్ సూర్య )** మండలంలో గవిచర్ల గ్రామానికి చెందిన 70 మంది బిఆర్ఎస్ నాయకులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరినారు.సోమవారం హనుమకొండ భవానినగర్ తన నివాసం యందు బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఆహ్వానించినారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు తప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలతో మమేకమై,అభివృద్ధి పథంలో ముందుకు సాగిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల విశ్వాసంతో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి అని అన్నారు.గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రత్యామ్నాయం అని ప్రజలు గ్రహించారు అని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజల అభ్యున్నతికి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రతి వర్గానికీ నచ్చుతున్నాయి అని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అలాగే, కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో రజక సంఘం గౌరవ అధ్యక్షులు ముప్పు సమ్మయ్య, మాజీ వార్డ్ మెంబర్స్ బర్ల సాంబయ్య, వెలిశాల రవి, ముప్పు రమేష్,రాములు, ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ వార్డ్ మెంబర్ రావుల బిక్షపతి, కుమారస్వామి, సాయిలు, శ్రీనివాస్, దాదాపు 70 మంది పార్టీలోకి చేరినారని ఆయన అన్నారు.

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి



## -గార్ల బయ్యారం సీఐ రవి కుమార్

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 25:** మండలంలో జరిగే వినాయక చవితి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగాకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకొని ఆదర్శంగా ఉండాలని గార్ల బయ్యారం సీఐ రవి కుమార్ అన్నారు.సోమవారం శాంతి కమిటీ సమావేశం స్థానిక పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిమజ్జనం రోజు పోలీసులకు సహ కరించాలన్నారు. పరిమితికి మించి డీజే సౌండ్లను పెట్టుకోవద్దని, ఎలాంటి గొడవలకు తావులేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు.మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు.కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద మద్యం తాగడం, పేకాట ఆడటం,అసభ్యకర నృత్యాలు చేయడం, అన్యమతస్తులను కించపరిచే ప్రసంగాలు చేయడం, పాటలు పాడడటం నిషేధమన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైని ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పంచాయతీలలో ప్రజాపాలన కుంటుపడింది

## -బిజెపి మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్



**బయ్యారం మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 25** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఆలస్యం కావడంతో గ్రామ పంచాయతీలలో పాలన కుంటుపడిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన గ్రామాలలో గాలికి వదిలేసింది అని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ విమర్శించారు.సోమవారం బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ఎదుట స్తానిక సమస్యలపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు చేయ్యడం లేదని,వీధిలైట్లు పెట్టలేని స్థితిలో ప్రభుత్వము ఉన్నదని,మండల వ్యాప్తంగా వీది కుక్కలు, కోతులు బెడదా ఎక్కువగా ఉందని,సీజనల్ వ్యాధుల పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని,వెంటనే ప్రభుత్వం స్తానిక సంస్థల నిర్వహించి,ప్రజా అవసరాలను, స్థానిక సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు .అనంతరం సూపరింటెండెంట్ దైవాధీనంనకు డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ గోపి, విశవేశ్వరరావు, బానోత్ శ్రీను, రామారావు, చంద్రయ్య,క్రాంతి,ఉపేంద్ర,మహేష్ కుమార్, వీరబాబు,ప్రేమ్, పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడిని, ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ ను సన్మానించిన కూడా చైర్మన్ ఇనగాల

**హన్మకొండ ,ఆగస్ట్ 25 మేజర్ న్యూస్ (సూర్య):** వర్ధన్నపేటలో తెలంగాణ పీసీసీ జనహిత పాదయాత్ర సందర్భంగా ఎల్కతుర్తి జంక్షన్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లను కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.





# పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

**రాయపర్తి ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య :** కుటుంబ సభ్యులు తనను మందలించాలని మనస్తాపం చెందిన ఒక వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని తేట్టే కుంట తండాలో సోమవారం చోటుచేసుకుంది మృతుని బంధువులు స్థానిక ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తె ట్టే కుంట తండాకు చెందిన బానోత్ కన్య అనే వ్యక్తి తాగుడుకు బానిసై నిత్యం మద్యం సేవిస్తుండేవాడు ఇతనికి గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో ఇతనిని మద్యం సేవించకూడదని వైద్యులు సూచించారు అయినా కన్య ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతనిని మద్యం మానివేయాలని మందలించారు దీనితో మనస్తాపం చెందిన కన్య సోమవారం ఉదయం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు సేవించి అపస్మారక స్థితికి వెళ్ళిపోయాడు ఇది గమనించిన పక్క రైతులు అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో కన్యను వెంటనే వర్ధన్నపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు మృతుని కుమారుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై రాజేందర్ తెలిపారు

# మండల సమగ్ర అభివృద్ధి కోసం సమరశీల పోరాటాలు

## - ప్రజా ఉద్యమాల ద్వారనే సీపీఎం బలోపేతం
## - సీపీఎం పార్టీ లో పలువురు చేరిక



**జఫర్ గడ్, ఆగస్టు 25 మేజర్ న్యూస్ సూర్య:** జఫర్ గడ్ మండల అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు రాపర్తి రాజు, పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం కాట సుధాకర్ అధ్యక్షన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా రాజు హాజరై మాట్లాడుతూ జఫర్గడ్ సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. మండలంలో స్థానిక సమస్యలు అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయని మండిపడ్డారు. గ్రామాలలో పారిశుధ్య లోపించి ప్రజలకు సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వెంటనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ అంతర్గత రోడ్లు ఇటీవల కురిసిన వానలతో చిత్తడిగా మారాలని తెలియజేశారు. గ్రామపంచాయతీ అధికారులు కలిగించుకొని గ్రామాలలో నెలకొన్న గ్రామ సమస్యలు, అంతర్గత రోడ్లు వెంటనే బాగు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇబ్బందులను పరిష్కరించాలని, సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుందన్నారు. గ్రామాలలో స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడం వలన గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ సమస్యలు అవతారం ఇస్తున్నాయని అన్నారు. గ్రామాలలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ , పారిశుద్ధ్యం లోపించి అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. జఫర్గడ్ మండలంలో రిజర్వాయర్ పనులు ఎక్కడ పడితే అక్కడ ఆగిపోయాయని అన్నారు. దీంతో రైతులకు పంట పొలాలకు సాగునీరు అందిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పెండింగ్ లో ఉన్న రిజర్వాయర్ కాల్వ పనులు వెంటనే పూర్తి చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రజలు, కార్మికులు, రైతులు, కర్షకులు ఎదుర్కొంటున్నఅనేక సమస్యలు సమస్యలను సిపిఎం పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తున్న పార్టీ అన్నారు.

సిపిఎం పార్టీలో పలువురు చేరిక

సిపిఎం పార్టీలోకి కోనూరు, జఫర్గడ్ గ్రామాలకు చెందిన పలువురు యువకులు, నాయకులు సిపిఎం పార్టీలో చేరడం జరిగింది. సిపిఎం పార్టీలోకి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారు కనకయ్య, కుమారస్వామి, కుమార్, బాపు, సతీష్, నాగరాజు, వినోద్, యాకమ్మ, సిద్దు, పవన్ చారి, శ్రీకాంత్, పలువురు సిపిఎం పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరే వారికి పార్టీ అండగా ఉంటుందని దీవా వ్యక్తం చేశారు. అనేక గ్రామంలో సమస్యలు నిత్యకృతంగా ఉన్నాయని, పార్టీలో చేరిన నాయకులు నిరంతరం పార్టీ బలోపేతానికి, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీలకు కోసం నిత్యం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సభ్యులు రాపర్తి సోమయ్య, షబానా, పార్టీ మండల కార్యదర్శి గుండెవేని రాజు, మండల కమిటీ నాయకులు నక్క యాకయ్య, నల్ల తీగల శ్రీను, అజయ్, శంషుద్దీన్, నరసింగం, చిరంజీవి, బిక్షపతి, యాదగిరి, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతర అభివృద్ధి పనులు ఆదివాసి నిరుద్యోగ సంఘాలకు కేటాయించాలని మన్య సీమ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు ఈసం యాదయ్య



**మంగపేట, ఆగస్టు 25, సూర్య (మేజర్ న్యూస్):** మేడారం మహా జాతర అభివృద్ధి పనులు ఆదివాసి నిరుద్యోగ సంఘాలకు కేటాయించాలని మన్య సీమ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు ఈసం యాదయ్య అన్నారు. ములుగు ఏజెన్సీలో రెండు సంవత్సరాలకోక్కసారి జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులకు 100 కోట్ల రూపాయల కేటాయించిన ఏ ఒక్క పని కూడా ఆదివాసి సంఘాలకు ఆదివాసి కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా షెడ్యూల్ ఏరియాలో ఆదివాసి గిరిజనుల చట్టాలకు విరుద్ధంగా టెండర్ల పేరు తో, కాంట్రాక్టర్లు ఇచ్చే కాసులకు కమిషన్లకు కక్కుర్తి పడి ఇంజనీరింగ్ అధికారులు ఆదివాసులకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు మాట్లాడుతూ ఈ విషయం పై మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పిఓ, దృష్టి పెట్టి వెనుకబడిన ఆదివాసుల పక్షాన నిలబడి ఆదివాసులు ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని కోరారు. ములుగు జిల్లా ఏజెన్సీలో, అధికార రాజకీయ పార్టీల వల్ల వారి కార్యకర్తల వల్ల గిరిజనేతర కాంట్రాక్టర్లు గుత్తేదారుల ముందు ఆదివాసి సంఘాలు నిలబడలేకపోతున్నాయని, మంత్రి సీతక్క, మేడారం అభివృద్ధి పనులు కొన్ని నిరుద్యోగులైన ఆదివాసి సంఘాలకు కేటాయిస్తారని ఆశిస్తున్నామని అన్నారు. మేము చాలా అసహనానికి గురవుతున్నాం, చాలా ఆవేదన పడుతున్నాం ఆదివాసీలుగా మేము ఆన్లైన్ టెండర్ల వల్ల చాలా నష్టపోతున్నాం వెనుకబడుతున్నాం ఇంజనీరింగ్ అధికారులు గిరజనేతర కాంట్రాక్టర్లు.. ఇచ్చే డబ్బులకు అమ్ముడుపోయి మా అమాయక ఆదివాసులకు నష్టం కలిగిస్తూ,మోసం చేస్తూనే ఉన్నారు,2003 సంవత్సరంలో.ఇ ప్రోక్రూట్ మెంట్ ఆన్లైన్ టెండర్ ఏర్పడి నేటికీ 22 సంవత్సరాలు ఇంజనీరింగ్ అధికారులు చేసే తప్పుల వలన, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారు ప్రభుత్వంపై వ్యతిరేకత తీసుకొస్తున్నారు,మంత్రి సీతక్క ఈ విషయాన్ని గమనించాలి అధికార పార్టీ కార్యకర్తల మాట వినకూడదు ఆదివాసి సంఘాలు తిరుగబడితే ఉద్యమం ఏ విధంగా ఉంటుందో ఆచరణ ద్వారా చూపిస్తాం, 20 24 గత జాతరలో జరిగినట్టుగా ఈసారి మా ఆదివాసి సంఘాలను మోసం చేయకండి ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాలపై వెనుకబడిన అట్టడుగు అమాయక ఆదివాసీల పక్షాన ములుగు జిల్లా పత్రిక సోదరులు వాస్తవాన్ని వెలుగులోకి తీసుకురావాలని అధికార పార్టీ రాజకీయ నాయకులకు కార్యకర్తలకు కనువిప్పు కలగాలని వారి ఆలోచన ధోరణి మారాలని ఆశిస్తూ మ ఆదివాసి సోదరులకు తెలియజేయునది మేడారం జాతరలో షాపులు దుకాణాలు కోసం కాదు కొట్లాట షెడ్యూల్ ప్రాంతంలో ఎస్టి సబ్ ప్లాన్ నిధులు మేడారం జాతరకు 150 కోట్లు విడుదలయితే అందులో ఏ ఒక్క ఆదివాసి కాంట్రాక్టర్ ఆదివాసి నిరుద్యోగులకు ఆదివాసి సంఘాలకు అభివృద్ధి పనులు ఇవ్వకుండా అడ్డుకుంటాంలు వాటిపై ఆదివాసి సంఘాలుగా ఐకమత్యంతో పోరాడాలని మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర నాయకులు ఈసం యాదయ్య, మన్య సీమ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు కోరారు

# అర్చక ఉద్యోగుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గణేష్ ఎన్నిక



**మంగపేట, ఆగస్టు 25, సూర్య (మేజర్ న్యూస్):** హైదరాబాదులోని బోలక్పూర్ భవాని శంకర దేవాలయ ప్రాంగణంలో సోమవారం రాష్ట్రంలోని అర్చక ఉద్యోగుల సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకోగా అర్చక ఉద్యోగుల మలిదశ (గ్రాంట్ ఇన్ ఎయిడ్) సాధన సమితి ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్న గొర్లపల్లి గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

- ఒకరి పరిస్థితి విషమం
- క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన ప్రభుత్వ వైద్యుడు





**చిట్యాల, ఆగస్టు 25 మేజర్ న్యూస్:** ఎదురుగా రెండు ద్వి చక్ర వాహనాలు ఢీ కొనడంతో ఒకరు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం రాత్రి మండలంలోని నవాబుపేటలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మొగుళ్లపల్లి మండలం బంగ్లాపల్లి కి చెందిన ఎండీ అంకుష్, సలీమ, దంపతులు పని నిమిత్తం చిట్యాల మండలం కు వచ్చి సాయంత్రం తిరిగి వెళుతున్న క్రమంలో మొగుళ్లపల్లి మండలం పెద్దకోమటి పల్లి కి చెందిన గడ్డం శివకుమార్ చిట్యాల కు వస్తున్నాడు. ఈ క్రమంలో నవాబుపేట వద్ద రెండు ద్విచక్ర వాహనాలు వేగంగా ఢీ కొనడంతో సలీమా అంకూస్ లకి స్వల్ప గాయాలు కాగా గడ్డం శివకుమార్ తీవ్ర గాయాలైనాయి. చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో అసిస్టెంట్ సివిల్ సర్జంగా పని చేస్తున్న పొనగంటి మనోజ్ కుమార్ విధులు పూర్తిచేసుకుని హుజురాబాద్ వెళుతున్న క్రమంలో ఘటన స్థలం గాయపడిన క్షతగాత్రులను గ్రామస్తులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు సహాయంతో తన కారులో చిట్యాల ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన గడ్డం శివకుమార్ పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి రిఫర్ చేశారు. రోడ్డు ప్రమాద ఘటన విషయం తెలియగానే స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ ఘటనస్థలికి వెళ్లి పరిశీలించారు.

# విద్య రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

## ఏబీవీపీ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ గుజ్జల ప్రేమ్ కుమార్




**భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 25 మేజర్ న్యూస్:** ఏబీవీపీ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ గుజ్జల ప్రేమ్ కుమార్ అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని పేద విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారని ఆయన అన్నారు ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ కళాశాల కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారిపోతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఈ సందర్భంగా అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి,విఘ్నేష్,ప్రదీప్,చారి,వైష్ణవి,మానస,తదితరులు పాల్గొన్నారు.

# కుంటుపడుతున్న విద్యాశాఖ

## - టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్



**మంగపేట, ఆగస్టు 25, సూర్య (మేజర్ న్యూస్):** విద్యాశాఖ కుంటుపడుతున్నదని టీఎస్ యుటిఎఫ్ మంగపేట మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరానికి జూన్ లో సర్ప్లస్మెంట్ (ఉపాధ్యాయుల :విద్యార్థులు ) లకు అనుగుణంగా డిప్యూటేషన్ జీవో ను విడుదల చేసినప్పటికి, మండలంలో గత నెలలో డిప్యూటేషన్ అనే అంశం పైన ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశంలో నిర్ణయం తీసుకొని, సెలక్షన్ లిస్టును డీఈవో కార్యాలయానికి పంపగా ఫైనల్ లిస్టు పంపి 30 రోజులు గడుస్తున్నప్పటికీ ఎంపీపీ ఎస్ రేగులగూడెం పాఠశాలలో 36 మంది విద్యార్థులు ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో విద్యాబోధన నిర్వహించడం జరుగుతుందని అన్నారు . అంతేకాకుండా ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా , తన స్వార్థపూరితంగా ఎంఈఓ, కొంతమంది ఉపాధ్యాయుల పైన కక్ష కట్టి డిప్యూటేషన్లు పంపించి, కొంతమందిని పంపించకపోవడం బాధకారం అన్నారు. దీనితో విద్యలో కుంటుపడుతున్నదని. ఇప్పటికైనా ఏకోపాధ్యాయ పాఠశాలకు న్యాయం చేయాలని జిల్లా అధికారులను కోరారు.